APBIL/26/A4072.

గోదావరి భవిష్యత్

# వార్త

గోదావరి స్పెషల్ బులిటెన్

తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 75 ఆగస్టు 05 బుధవారం 2026 పేజీలు : 8 వెల : 2 రూ.

## నేను తప్పు చేయలేదు.. దేనికైనా సిద్ధమే..

తమిళనాడు ప్రతిపక్ష డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్ అరెస్టుతో అక్కడ రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. నటి త్రిషపై అసభ్య వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై పోలీసులు నేడు ఉదయనిధిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. అరెస్టు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తాను ఏ తప్పూ చేయలేదని స్పష్టం చేశారు. ఎలాంటి పరిణామాలనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. తనపై వస్తున్న ఆరోపణలను ఎమ్మెల్యే ఉదయనిధి కొట్టిపారేశారు. 'నేను ఎవరిని ఉద్దేశించి ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. రైతుల సమస్యలపై ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు పాలక పక్షం వద్ద సమాధానం లేదు. కావేరీ జలాల వివాదంపై కూడా నోరు మెదపట్లేదు. ఈ అంశాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకు నిన్న నేను నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తే నన్ను అరెస్టు చేశారు. ఎడిట్ చేసిన కొన్ని వీడియోలను వాళ్లు ప్రచారం చేస్తున్నారు. తప్పుడు వార్తలను వ్యాపింపజేస్తున్నారు' అని ఉదయనిధి అన్నారు.

## రాజీనామా చేస్తానంటే.. వెంటనే ఓకే చేస్తా.. అసంతృప్తులపై కర్ణాటక సీఎం వ్యాఖ్య

ఇటీవల కర్ణాటక కేబినెట్ విస్తరణ నేపథ్యంలో మంత్రిగా అవకాశం దక్కని అనేక మంది ఎమ్మెల్యేలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్న నేపథ్యంతో సీఎం డీకే శివకుమార్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. అవకాశాలు వచ్చే వరకూ సహనంతో ఉండాలని హితవు పలికారు. ఎవరైనా రాజీనామా చేస్తానంటే నిమిషాల్లో ఒకే చేస్తానని కూడా తేల్చి చెప్పారు. తాజా కేబినెట్ విస్తరణలో 20 మంది ఎమ్మెల్యేలకు అవకాశం దక్కిన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన రెండు నెలలకు సీఎం డీకే తన కేబినెట్‌ను విస్తరించారు. కేబినెట్‌లో చోటు దక్కక అసంతృప్తితో ఉన్న వారిని ఉద్దేశించి పలు కీలక వ్యాఖ్యలు చేశారు. 'రిజైన్ చేస్తానన్న వారంతా రాజకీయాలు చేస్తున్నట్టే. రాజీనామా చేస్తాననే వారిని ఎవ్వరూ ఆపలేరు. కానీ వారికి ఒక పార్టీ కావాలి. పార్టీలో భవిష్యత్తు కావాలి. అలాంటివి ఇచ్చేది తమ పార్టీ ఒక్కటే. ధరమ్ సింగ్ సమయంలో నేను రాజీనామా చేసుండొచ్చు. ఆ తరువాత కూడా అలాంటి పరిస్థితులు వచ్చాయి. సిద్ధరామయ్య సమయంలో కూడా ఈ పరిస్థితి ఉంది. ఆ సమయాల్లో నేను ఓర్పుతో ఉండలేదా? వీరేంద్ర పాటిల్ హయాంలో బంగారప్పకు అవకాశం దక్కలేదు. ఖర్గే సాబ్‌కు అవకాశం రాలేదు. ఒకసమయంలో ధరమ్ సింగ్‌కు ఛాన్స్ రాలేదు.

## వై ఫ్లైఓవర్‌కు తుదిరూపు



హైదరాబాద్ సిటీ: మహా నగరంలో అత్యంత ట్రాఫిక్ ఉండే కోర్ సిటీలో 'వై' ఆకారంలో ఫ్లై ఓవర్ నిర్మాణానికి డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు (డీపీఆర్) సిద్ధమవుతోంది. నాంపల్లి నుంచి లక్డీకాపూల్ వరకు అసెంబ్లీ వెనుక వైపు నుంచి నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన విషయం విధితమే. నాంపల్లి వైపు నుంచి లక్డీకాపూల్ వైపు వన్ వే ఉండేలా 1.450 కిలోమీటర్ల మేర మూడు లేన్లతో ఫ్లైఓవర్‌ను డిజైన్ చేస్తున్నారు. నగరంలో నాంపల్లి నుంచి లక్డీకాపూల్ వరకు ట్రాఫిక్ రద్దీ విపరీతంగా ఉంటుంది. భారీ వాహనాలతో రాత్రి వేళలోనూ అదే పరిస్థితి. ఈ మార్గంలో మూడు సిగ్నల్స్ ఉండగా, అందులో ఒకటి ఫ్రీ లెఫ్ట్ ఉంటుంది. సిగ్నల్ పడినా, పడకపోయినా అన్ని రోజుల్లోనూ, వేళల్లోనూ ఇక్కడ ట్రాఫిక్ ఇబ్బందులుంటాయి. అసెంబ్లీ సమావేశాల సందర్భంలో ట్రాఫిక్ అంక్షలు విధిస్తే వాహనదారులకు నరకమే. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ ఫ్లైఓవర్ నిర్మించాలని ఖరారు చేసింది. హెచ్‌ఎండీఏ ఆధ్వర్యంలో డీపీఆర్‌ను రూపకల్పన చేస్తున్నారు. నాంపల్లిలోని తెలుగు యూనివర్సిటీ ముందు నుంచి పబ్లిక్ గార్డెన్ మీదుగా అసెంబ్లీ వెనుక వైపు నుంచి రైల్వే లైన్ వెంట ఫ్లై ఓవర్ రానుంది. లక్డీకాపూల్ వద్దకు రాగానే ఫ్లై ఓవర్ రైల్వే లైన్ మీదుగా వెళ్లనుంది. ఈ మార్గం 1.450కిలోమీటర్ల మేర మూడు లేన్లతో వన్ వే ఉండేలా డిజైన్ చేస్తున్నారు. ఇక్కడే ఫ్లైఓవర్ రెండుగా చీలి ఒక మార్గం మాసబ్ ట్యాంక్ వైపు గల ఫ్లైఓవర్‌కు అనుసంధానంగా రానుంది. దీన్ని రెండు లేన్లతో దాదాపు 400మీటర్ల మేర ఉండేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఇక మరో మార్గం ఖైరతాబాద్ వైపు రోడ్డుకు అనుసంధానం కానుంది. దీన్ని కూడా రెండు లేన్లతో దాదాపు 530 మీటర్ల మేర ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. దీంతో వై ఆకారంలో ఉండనుంది. వై ఆకారంలో ఫ్లైఓవర్ నగరంలో కొత్తది కాదు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ హయాంలో పంజాగుట్టలోనూ నిర్మించారు. అదే తరహాలో నాంపల్లి నుంచి లక్డీకపూల్ వరకు డిజైన్ చేస్తున్నారు. ట్రాఫిక్ అంచనాలపై ఓ కన్సల్టెన్సీ సంస్థ ద్వారా సర్వే చేసినట్లు తెలిసింది. టోపోగ్రఫీ సర్వే తుదిదశలో ఉన్నది. ఫ్లైఓవర్ నిర్మాణానికి ఏయే ప్రాంతాల్లో ఎన్ని ఫిల్లర్లు నిర్మించాలి? డౌన్ ర్యాంపులు, సేకరించాల్సిన ప్రభుత్వ భూములు, రైల్వే అనుమతులు, నిర్మాణ వ్యయం, తదితర అంశాలతో డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు (డీపీఆర్)ను తుదిరూపు చేరినట్లు తెలిసింది. త్వరలో డీపీఆర్‌ను సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్‌ఎండీఏ అందజేయనుంది.

## పాకిస్థాన్ జెర్సీలో సచిన్ టెండూల్కర్




క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ భారత జట్టుకు ఎన్నో చిరస్మరణీయ విజయాలు అందించిన సంగతి తెలిసిందే. అయితే భారత్ తరఫున అంతర్జాతీయ అరంగేట్రం చేయడానికి రెండేళ్ల ముందే అతడు పాకిస్థాన్ జెర్సీ ధరించి మైదానంలోకి దిగిన విషయం చాలా మందికి తెలియదు. 1987లో పాకిస్థాన్ జట్టు భారత పర్యటనకు వచ్చింది. ఆ సమయంలో ముంబైలోని బ్రబోర్న్ స్టేడియంలో జరిగిన 40 ఓవర్ల ప్రదర్శన మ్యాచ్‌లో ఈ ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది.

అప్పుడు సచిన్ వయసు కేవలం 13 ఏళ్లు. భోజన విరామం తర్వాత పాకిస్థాన్ ఆటగాళ్లు జావేద్ మియాందాద్, అబ్దుల్ ఖాదిర్ మైదానాన్ని వీడటంతో ప్రత్యామ్నాయ ఫీల్డర్ల అవసరం ఏర్పడింది. అప్పటి పాక్ కెప్టెన్ ఇమ్రాన్ ఖాన్, క్రికెట్ క్లబ్ ఆఫ్ ఇండియా ప్రతినిధులను స్థానిక యువ ఆటగాళ్లను పంపించాలని కోరాడు. ఆ అవకాశాన్ని అందిపుచ్చుకున్న సచిన్ వెంటనే పాకిస్థాన్ జెర్సీ ధరించి సబ్‌స్టిట్యూట్ ఫీల్డర్‌గా బరిలోకి దిగాడు. ఆ మ్యాచ్‌లో అప్పటి భారత కెప్టెన్ కపిల్ దేవ్ కొట్టిన బంతిని సచిన్ ఔట్ ఫీల్డ్‌లో అందుకోవడం విశేషం. ఈ సంఘటనను సచిన్ తన ఆత్మకథ 'ప్లేయింగ్ ఇట్ మై వే'లో కూడా ప్రస్తావించాడు. 'నేను ఒకప్పుడు పాకిస్థాన్ జట్టుకు ఫీల్డింగ్ చేశానని ఇమ్రాన్ ఖాన్‌కు గుర్తుందో లేదో నాకు తెలియదు' అని అందులో పేర్కొన్నాడు. సచిన్ చిన్ననాటి స్నేహితుడు మార్కస్ కౌటో తాజాగా ఈ విషయంపై స్పందించాడు. బౌండరీ లైన్ వద్ద ఫీల్డింగ్ చేయాల్సి రావడంతో సచిన్ కొంత నిరాశకు గురయ్యాడట. పెద్ద షాట్లు క్యాచ్‌లుగా వచ్చే అవకాశం ఉందా అని అడగగా, అవి నేరుగా స్టాండ్స్‌లోకే వెళ్తున్నాయని తాను చెప్పినట్లు కౌటో గుర్తు చేశాడు. ఆ మ్యాచ్‌లో భారత్ ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆ తర్వాత రెండేళ్లకే సచిన్ భారత జట్టులోకి అరంగేట్రం చేసి, ఇదే ఇమ్రాన్ ఖాన్, వసీం అక్రమ్, వకార్ యూనిస్ వంటి దిగ్గజ బౌలర్లను భారత జెర్సీలో ఎదుర్కొని ప్రపంచ క్రికెట్‌లో తనదైన ముద్ర వేశాడు.

## ఏఐ యుగంలో ఉద్యోగాల భవిష్యత్తు.. 2 లక్షల జీతం నుంచి 40 వేలకు పతనం



ప్రపంచవ్యాప్తంగా కృత్రిమ మేధస్సు తీసుకొస్తున్న మార్పులు కేవలం సాంకేతిక విప్లవానికే పరిమితం కాకుండా.. లక్షలాది మంది ఉద్యోగుల ఆర్థిక జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ముఖ్యంగా కంటెంట్ రైటింగ్, డిజిటల్ మార్కెటింగ్, గ్రాఫిక్ డిజైనింగ్, కాపీరైటింగ్ వంటి రంగాల్లో ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అయిన ఒక కాపీరైటర్ అనుభవం ఈ కొత్త సవాలును ప్రపంచం ముందుకు తీసుకొచ్చింది. ఒకప్పుడు వివిధ ఫ్రీలాన్స్ ప్రాజెక్టులు, కార్పొరేట్ అసైన్‌మెంట్‌ల ద్వారా నెలకు దాదాపు 2 లక్షలు సంపాదించిన ఆ వ్యక్తి, 2026 నాటికి ఏఐ ప్రభావం వల్ల తన ఆదాయం తీవ్రంగా పడిపోయి.. ప్రస్తుతం నెలకు కేవలం 40 వేల జీతంతో ఉద్యోగం చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కథలో అత్యంత విచారకరమైన.. ఆలోచించాల్సిన విషయమేమిటంటే గతంలో కంటే ఇప్పుడు అతనిపై బాధ్యతలు, పనిభారం భారీగా పెరిగాయి. గతంలో ఐదుగురు సిబ్బంది కలిసి చేసే పనిని ఇప్పుడు ఏఐ టూల్స్ సహాయంతో అతను ఒక్కడే చేయాల్సి వస్తోంది. కానీ అందుకు లభిస్తున్న వేతనం మాత్రం ఐదో వంతుకు పడిపోయింది. ఈ పరిణామం నేటి ఉద్యోగ మార్కెట్ నిష్ఠూర సత్యాన్ని కళ్లకు కడుతోంది. ఈ పరిస్థితి ఒక్క వ్యక్తికి మాత్రమే పరిమితమైనది కాదు. నేడు ప్రపంచవ్యాప్తంగా అనేక సంస్థలు తమ నిర్వహణ ఖర్చులు తగ్గించుకునే క్రమంలో ఏఐ సాధనాలను విస్తృతంగా ఆశ్రయిస్తున్నాయి. ప్రాథమిక కంటెంట్ తయారీ, ప్రకటనల కాపీలు, సోషల్ మీడియా పోస్టులు, బేసిక్ డిజైన్ పనులను ఏఐ క్షణాల్లో పూర్తి చేయగలుగుతోంది. దీనివల్ల కంపెనీలు ఫ్రీలాన్సర్లకు ఇచ్చే ప్రాజెక్టుల బడ్జెట్‌ను భారీగా తగ్గించేసి అంతర్గతంగా ఉన్న తక్కువ మంది ఉద్యోగులతోనే ఏఐ సహాయంతో పనులు పూర్తి చేయిస్తున్నాయి. ఫలితంగా ఏఐ వల్ల ఉత్పాదకత పెరుగుతున్నప్పటికీ ఆ ఆర్థిక ప్రయోజనం కంపెనీల ఖాతాల్లోకే వెళ్తోందే తప్ప.. కష్టపడి పనిచేసే ఉద్యోగుల వేతనాల రూపంలో ప్రతిబింబించడం లేదు. పైగా ఒక్కరితోనే ఎక్కువ పని చేయిస్తూ వేతనాలను తగ్గించే ధోరణి పెరుగుతోంది. అయితే ఈ మార్పులను లోతుగా విశ్లేషిస్తే ఉద్యోగాలు పూర్తిగా అంతరించి పోతున్నాయని భావించలేము. కానీ ఉద్యోగాల స్వభావం, వాటికి అవసరమయ్యే నైపుణ్యాలు వేగంగా రూపాంతరం చెందుతున్నాయని అర్థమవుతోంది. సాంప్రదాయ పద్ధతుల్లో కేవలం ప్రాథమిక పనులు మాత్రమే చేసే వారికి అవకాశాలు తగ్గడమే కాకుండా వేతన కోతలు తప్పడం లేదు. అదే సమయంలో ఏఐని సమర్థవంతంగా నియంత్రిస్తూ.. దాని ద్వారా నాణ్యమైన ఫలితాలను రాబట్టగల నైపుణ్యం ఉన్న నిపుణులకు కొత్త అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయి. ముఖ్యంగా ఏఐ నుంచి సరైన అవుట్‌పుట్ రాబట్టే 'ఏఐ ప్రాంప్ట్ ఇంజనీరింగ్', బ్రాండ్ వ్యూహాలను రూపొందించే 'కంటెంట్ స్ట్రాటజీ', ఏఐ అందించిన సమాచారంలో తప్పులను సరిదిద్ది నిజానిజాలను నిర్ధారించే 'హ్యూమన్ రివ్యూ ఉ ఫ్యాక్ట్ చెకింగ్' వంటి విభాగాలు ఇప్పుడు కీలక పాత్ర పోషిస్తున్నాయి. యంత్రాలు ఎంత వేగంగా పనిచేసినప్పటికీ వాటికి మానవీయ ఆలోచన, లోతైన సృజనాత్మకత, భావోద్వేగ అవగాహన, వ్యాపార వ్యూహాలను జోడించే సామర్థ్యం ఉండవు. అందుకే కేవలం కంటెంట్ సృష్టించడం మాత్రమే కాకుండా ఈ మానవీయ నైపుణ్యాలను మేళవించే నిపుణులకు భవిష్యత్తులోనూ డిమాండ్ కొనసాగుతుందని పరిశ్రమ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. దీప్కే షాకింగ్ కామెంట్స్ మొత్తానికి ప్రస్తుతం వైరల్ అవుతున్న ఈ పోస్ట్ కేవలం ఒక వ్యక్తి అనుభవం మాత్రమే కాక రాబోయే రోజుల్లో ఉద్యోగ ప్రపంచం ఎదుర్కొనే పర్యవసానాలకు ఒక స్పష్టమైన నిదర్శనంగా నిలుస్తోంది. ఏఐ అనేది ఉద్యోగుల ఉపాధిని దెబ్బతీసే ఒక ప్రత్యర్థి కాదు.. అది పనిని వేగవంతం చేసే ఒక శక్తివంతమైన సాధనం మాత్రమేనని గ్రహించాలి. ఈ సాంకేతిక మార్పులతో పోటీ పడకుండా దాన్ని తమకు అనుకూలంగా మలుచుకుంటూ నిరంతరం కొత్త నైపుణ్యాలను నేర్చుకునే వారే రాబోయే రోజుల్లో ఉద్యోగ మార్కెట్‌లో స్థిరంగా నిలదొక్కుకోగలరు. ఉద్యోగాలు పూర్తిగా కనుమరుగవడం కంటే వేతన నిర్మాణం, పనిచేసే విధానం శరవేగంగా మారుతున్నాయనే విషయాన్ని ఈ పరిణామాలు ప్రతి ఒక్కరికీ గుర్తుచేస్తున్నాయి.

## విషాదం.. గుండెపోటుతో బ్రెజిల్ ప్లేయర్ మృతి




క్రీడా రంగంలో విషాదం చోటుచేసుకుంది. బ్రెజిల్‌కు చెందిన 34 ఏళ్ల యూఎఫ్‌సీ ఫైటర్ అలన్ నాసిమెంటో గుండెపోటుతో మరణించాడు. సోమవారం ఉదయం నిద్రలోనే అలన్ తుదిశ్వాస విడిచినట్లు యూఎఫ్‌సీ అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఫ్లైవెయిట్ విభాగంలో అతడి చివరి పోరాటం జూన్‌లో జరిగింది. అందులో మిచ్ రాపోసో చేతిలో అలన్ ఓడిపోయాడు. యూఎఫ్‌సీ తెలిపిన వివరాల ప్రకారం... అలన్‌కు సోమవారం తెల్లవారుజామున నిద్రలోనే గుండెపోటు వచ్చింది. కుటుంబ సభ్యుల సమాచారంతో వైద్యులు వచ్చి సీపీఆర్ చేశారు. కానీ అప్పటికే అతడు మృతి చెందినట్లు తెలుస్తోంది. ఇక ప్రొఫెషనల్ మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్(ఎంఎంఏ) కెరీర్‌లో ఫైటర్‌గా 22 విజయాలు, 7 ఓటములను చవిశాడు. గతంలో కోచ్ డియెగో లిమా వద్ద నాసిమెంటో శిక్షణ తీసుకున్నాడు. ఈ సమయంలోనే మాజీ యూఎఫ్‌సీ లైట్‌వెయిట్ ఛాంపియన్ చార్లెస్ ఒలివెరా, యూఎఫ్‌సీ లైట్‌వెయిట్ ఎల్వెస్ బ్రెనర్‌తో సహా పలువురు స్టార్ బ్రెజిలియన్ ఫైటర్లతో తలపడ్డాడు. మరోవైపు యూఎఫ్‌సీ అలన్ నాసిమెంటో చేసిన ఎంఎంఏ ఫైటర్‌గా సాధించిన విజయాలను గుర్తు చేసుకుంటూ ఓ ప్రకటన విడుదల చేసింది. అలన్ ఒక నైపుణ్యం ఉన్న క్రీడాకారుడని, పరిపూర్ణ ఎంఎంఏ ఫైటర్ అని కొనియాడింది. అలాన్ తన పట్టుదల, వినయం, గౌరవం, పోరాట స్ఫూర్తితో అందరికీ స్ఫూర్తినిచ్చాడని పేర్కొంది.

## కామన్‌వెల్త్ క్రీడలకు ఆతిథ్యమిచ్చేందుకు హర్యానాకు ఛాన్స్ ఇవ్వాలి: కాంగ్రెస్ ఎంపీ




కామన్‌వెల్త్ క్రీడలకు ఆతిథ్యమిచ్చే అవకాశాన్ని హర్యానాకు ఇవ్వాలని రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంటు కాంప్లెక్స్ ముందు నిరసనకు దిగారు. ఇతర రాష్ట్రాలతో కలిసి సంయుక్తంగా ఆతిథ్యమిచ్చే అవకాశాన్ని అయినా ఇవ్వాలని కోరారు. భారత క్రీడావిజయాల్లో హర్యానా పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. కాబట్టి, 2030లో జరగనున్న కామన్‌వెల్త్ క్రీడలకు ఆతిథ్యమిచ్చే అవకాశం తమకు దక్కాలని చెప్పారు. ఈ నిరసనల్లో కాంగ్రెస్ ఎంపీ దీపీందర్ సింగ్ హుడాతో పాటు ఎంపీలు జైప్రకాశ్, వరుణ్ ముల్లానా, సత్‌పాల్ బ్రహ్మచారి, కర్మవీర్ బౌద్ధ కూడా పాల్గొన్నారు. హర్యానా మెడల్స్ తెస్తుంటే గుజరాత్‌లో క్రీడలు నిర్వహించడమేమిటని వారు ప్రశ్నించారు. క్రీడల వేదికపై కేంద్రం మరోసారి పునరాలోచించాలని కోరారు. హర్యానా హక్కులు సాధించుకునేందుకు తాము ప్రయత్నిస్తున్నామని చెప్పారు. హర్యానా జనాభా తక్కువైనప్పటికీ అంతర్జాతీయ క్రీడా ఈవెంట్స్‌లో అత్యధిక మెడల్స్ సాధిస్తున్న రాష్ట్రంగా నిలుస్తోందని అన్నారు. క్రీడారంగంలో యావత్ దేశంలో హర్యానా ముందుందని గుర్తు చేశారు. 2030 కామన్‌వెల్త్ క్రీడలకు ఆతిథ్యమిచ్చే అవకాశం కోసం భారత్ ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. ఇందుకు కావాల్సిన మౌలిక వసతులు హర్యానాలో ఉన్నాయని రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీలు చెబుతున్నారు.

## డీఎంకే సభలో 'త్రిష.. త్రిష' నినాదాలు..



తమిళనాడు రాజకీయాలు ఎప్పుడూ కాస్త డ్రామా, కాస్త సినిమా, ఇంకొంచెం పొలిటికల్ మసాలాతో కిక్కిచ్చేలా ఉంటాయి. కానీ ఇటీవల డీఎంకే నిర్వహించిన ఒక బహిరంగ సభలో మాత్రం పొలిటికల్ డైలాగుల కంటే సినిమా నినాదాలే ఎక్కువగా రీసౌండ్ ఇచ్చాయి. దళపతి విజయ్ సొంతంగా 'తమిళగ వెట్రి కళగం' పార్టీ పెట్టి పొలిటికల్ మైక్ చేతిలోకి తీసుకొని అధికారం సంపాదించాడు... ఇటు డీఎంకే కార్యకర్తలు మాత్రం ఆయనకు పూర్తి 'డిఫరెంట్ టాపిక్'తో సెటైర్లు వేస్తున్నారు. ఏకంగా పొలిటికల్ సభలోనే "త్రిష.. త్రిష.." అంటూ మైకులు బద్దలయ్యేలా నినాదాలు చేయడం ఇప్పుడు సోషల్ మీడియాలో రచ్చ రంబోలా సృష్టిస్తోంది! అసలు సభలో ఏం జరిగింది? డీఎంకే కీలక నేత, తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ మైక్ పట్టుకుని విపక్షాలపై ముఖ్యంగా కొత్తగా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన విజయ్‌పై విమర్శల బాణాలు సంధిస్తున్నారు. ప్రసంగంలో భాగంగా "పాపం విజయ్‌కి ఇప్పుడు ఒకే ఒక్క టెన్షన్ ఉందబ్బా..." అని ఉదయనిధి ఇంకా ఆ వాక్యం పూర్తి చేయనే లేదు. సభలోని జనాలకు ఏం అర్థమైందో ఏమో కానీ డీఎంకే కార్యకర్తల గుంపు ఒక్కసారిగా సమన్వయంతో "త్రిష... త్రిష..." అంటూ గట్టిగా అరవడం మొదలెట్టారు. దాంతో ఉదయనిధి చెప్పాలనుకున్న మైలేజ్ పాయింట్ కాస్త పక్కనపడిపోయింది. మైక్ ముందుకు వంగి అసలు నవ్వు ఆపుకోవడం ఆయన వల్ల కూడా కాలేదు. వేదికపై ఉన్న మిగతా సీనియర్ నాయకులు కూడా పొట్టచెక్కలయ్యేలా నవ్వుకున్నారు. పొలిటికల్ పంచ్ ఇద్దామని వచ్చిన ఉదయనిధి.. చివరికి ఆ నినాదాలు విని చిరునవ్వుతో సైలెంట్ అయిపోవడం అక్కడున్న వారిని విపరీతంగా ఆకట్టుకుంది. సినిమాలో కెమిస్ట్రీ.. రాజకీయాల్లో సెటైర్లు గత కొంతకాలంగా కోలీవుడ్ సోషల్ మీడియాలో విజయ్, త్రిషల గురించి ఏ స్థాయిలో పుకార్లు షికార్లు చేస్తున్నాయో అందరికీ తెలిసిందే. 'గిల్లి', 'లియో' సినిమాల హిట్ పెయిర్ అని పక్కన పెడితే.. వారిపై వస్తున్న మీమ్స్ రోజుకో రకంగా నెట్టింట వైరల్ అవుతుంటాయి. ఈ గ్యాప్‌ను డీఎంకే క్యాడర్ కరెక్ట్‌గా పట్టుకుంది. విజయ్ పొలిటికల్ ఇమేజ్‌ను దెబ్బతీయడానికి పెద్ద పెద్ద వ్యూహాలు ఆలోచించినా దొరకని పంచ్.. ఇలా డీఎంకే కార్యకర్తలకు చాలా ఈజీగా దొరికేసిందని నెటిజన్లు చమత్కరిస్తున్నారు. సోషల్ మీడియాలో మీమ్స్ పండగ ఈ సంఘటనకు సంబంధించిన వీడియో ఇప్పుడు ఇంటర్నెట్‌లో తెగ హల్‌చల్ చేస్తోంది. లక్షల వ్యూస్, వేలాది కామెంట్లతో నెట్టింట ట్రెండ్ అవుతోంది. "పొలిటికల్ స్పీచ్ వినడానికి వస్తే.. ఉచితంగా సినిమా గాసిప్స్ లభించాయి" అంటూ కొందరు కామెంట్ చేస్తుంటే.. విజయ్ ఫ్యాన్స్ ఫైర్ అవుతున్నారు. "రాజకీయ వేదికలపై ఇలాంటి వ్యక్తిగత విషయాలను లాగడం, నినాదాలు చేయడం సంస్కారం కాదు" అని విజయ్ మద్దతుదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నినాదాలపై డీఎంకే నాయకత్వం ఎలాంటి అధికారిక ప్రకటన ఇవ్వకుండా "అది కార్యకర్తల ఉత్సాహం మాత్రమే" అన్నట్లు లైట్ తీసుకుంది. దీప్కే షాకింగ్ కామెంట్స్ ఏది ఏమైనా తమిళనాడులో రాబోయే ఎన్నికల వేడి కంటే ముందే ఈ "త్రిష నినాదాల" కాక బాగా పెరిగిపోయింది. విజయ్ పొలిటికల్ సీరియస్‌నెస్‌ను తగ్గించేందుకు డీఎంకే ఇలాంటి చిలిపి దారులను వెతుక్కుంటోందా? లేక కార్యకర్తలే ఓవర్‌యాక్షన్ చేశారా అనేది పక్కనబెడితే.. ప్రస్తుతానికైతే తమిళ పొలిటికల్ డ్రామాలో త్రిష పేరు మాత్రం ఊహించని విధంగా టాప్ ట్రెండింగ్‌లో నిలిచింది.

## జల్ జీవన్ పనుల్లో వేగం పెంచాలి: పవన్ కల్యాణ్

అమరావతి : ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టుల పురోగతిపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో జల్ జీవన్ పనుల్లో మరింతగా వేగం పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తీర ప్రాంతాల తాగునీటికి జల్ జీవన్‌తో భద్రత కల్పించాలని వెల్లడించారు. లక్ష్యం దిశగా అమరజీవి జలధార మెగా వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుల పనులు వచ్చాయని తెలిపారు. రెండు ప్రాజెక్టుల కింద రూ.270 కోట్ల విలువైన పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. ఆయా నిర్మాణాల పనులను వేగవంతం చేశామని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. 400 కిలోమీటర్లకు పైగా పైప్‌లైన్ నిర్మాణం పూర్తి చేశామని వివరించారు. నాణ్యత ప్రమాణాలను స్వయంగా తాను పరిశీలిస్తానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.



# స్నేహబంధం శ్రేష్ఠమైనది

తల్లిదండ్రులతో కాని, సోదర సోదరీమణులతో కాని బంధువర్గంలో కాని మన బంధం మనకు తెలియకుండానే జరుగుతుంది. కాని స్నేహబంధం అనేది మనకు తెలిసి జరుగుతుంది. సాధారణంగా పరిచయమైనా ఒక్కోసారి అది విడదీయరాని స్నేహబంధంగా బలపడుతుంది. తల్లిదండ్రులతోను, అక్క చెల్లెళ్ళు, అన్నదమ్ములతోను పంచుకోని విషయాలను స్నేహితులతో పంచుకుంటాము. స్నేహితుల మధ్య స్వార్థానికి తావుండదు. కృష్ణుడు ద్రౌపదికి మంచి స్నేహితుడు. ఎన్నో ఆపద సమయాలలో సలహాలు, సహకారం అందించినట్లు మన పురాణాలు చెబుతుంది. నిజమైన స్నేహితుల మధ్య అవగాహన ఉంటుందే తప్ప అపోహలకు, అసూయలకు తావుండదు. అదే పురాణంలో కృష్ణుడు, కుచేలుడు స్నేహం కూడా మనకు చక్కటి ఉదాహరణ. స్నేహితుల మధ్య అంతస్తులు, పదవులు, అనేవి అడ్డుగోడలు కానేకావు. స్నేహానికి అసలైన నిర్వచనం దేవి సుదర్శన్. ఆమె స్నేహానికి చాలా విలువనిచ్చేవారు. బంధం విలువ తెలిసిన ఆమె స్నేహ బంధానికి కూడా చాలా విలువ ఇచ్చేది. స్నేహితులకి ఏదైనా సమస్య వస్తే ఆమెకే వచ్చినట్లుగా ఫీలయ్యేది. వీలైనంత వరకు ఆ సమస్యను తీర్చడానికి ప్రయత్నం చేసేది. మంచి సలహాలు, సూచనలు ఇచ్చేది. అటువంటి స్నేహితురాలు దూరమైనందుకు నాకు చాలా బాధగా వుంది. వందమంది మిత్రులు వున్నారా? చాలరు. ఒక్క శత్రువు ఉన్నాడా? చాలా ఎక్కువ అన్నారు ఒక కవి. స్నేహితులను సంపాదించుకోవడం ఆ స్నేహాన్ని జీవితాంతం నిలుపుకోవడం, నిజంగా చాలా మంచి పరిణామం. ఒక్క స్నేహితుడు, స్నేహితురాలు లేని జీవితం నిజంగా వ్యర్థం. స్నేహితుల మధ్య ఇచ్చిపుచ్చుకోవడాలు (డబ్బులు కావు) వుంటే ఆ స్నేహం కలకాలం నిలిచి వుంటుంది. ప్రేమ, అభిమానం, అనురాగం, ఆప్యాయతలు, మాత్రమే సుమండీ! స్నేహానికి కులగజ్జి అంటకూడదు. మత మౌఢ్యం ఉండదు. బాషా బేధం అడ్డురాదు. నీ స్నేహితులు ఎవరో చెప్పు నువ్వు ఎలాంటి వాడవో అర్థం అవుతుంది అన్నారో మహానుభావుడు. మన అభిరుచులకు దగ్గర వారే మనకు స్నేహితులౌతారు. స్నేహితుల కోసం అవయవదానం చేసిన మహాత్ములు వున్నారు. అటువంటి వారికి జోహార్లు. పూర్వ విద్యార్థులందరూ ఒక చోట సమావేశమై ఆహ్లాదంగా గడుపుతున్నారు. ఈ స్నేహ బంధం మరింత బలపడి తను పిల్లలకు జతకలసి ఈ బంధాన్ని మరింత బలోపేతం చేసుకున్న వారు వున్నారు. స్నేహాబంధం బంధుత్వంగా మారితే అది ఇంకా బావుంటుంది.



– గొర్రెల సత్యవతి, సెల్: 9492387819

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ



రాజమహేంద్రి ఆగస్టు 4 జీ ఎస్ బి వార్త : తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ శ్రీ డి. నరసింహ కిషోర్, ఐపీఎస్ గారు రాజమహేంద్రవరం లోని జిల్లా జడ్జి గారి ఛాంబర్లో ఇటీవల ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జిగా నియమితులైన శ్రీ జునైద్ అహ్మద్ మౌలానా గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## తెలుగుదేశం హయంలో గాదిలపాలెం గ్రామ అభివృద్ధి



గోకవరం జిఎస్బి వార్త ఆగస్టు 4 : తెలుగుదేశం పార్టీ హయాంలో గోకవరం మండలంలోని గాజులపాలెం గ్రామంలో విపరీతమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు జగ్గంపేట నియోజకవర్గం టిడిపి ప్రతినిధి గ ళ్ళ రాము అన్నారు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా మంగళవారం తెలుగుదేశం పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూగళ్ళ రామ ఆధ్వర్యంలో పలువురు టిడిపి నాయకులు గాజులపాలెం గ్రామంలో పర్యటించారు. గల్లా రాము మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో అద్వాన భరితంగా మారిన త శీటి కొండ నుండి రాఘవాపురం గ్రామం వరకు ఏడు కిలోమీటర్ల రహదారిని ఐదున్నర కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా సిమెంట్ రోడ్డు బిటి రోడ్డు వేసి నిర్మించారు అన్నారు అదేవిధంగా టిడిపి హయాంలో గ్రామంలోని 216 మందికి సామాజికపింఛన్లు ఇవ్వడం జరిగిందన్నారు .. స్థానిక ఎమ్మెల్యే జ్యోతులనెహ్రూ సహకారంతో గ్రామంలో ఉన్న అన్ని వీధిలో సిమెంట్ రోడ్లు డ్రై న్లు నిర్మించడం జరిగిందన్నారు. గ్రామంలోని ఆయ కట్టు రైతులకు పుష్కర కాలువ ద్వారా పు పుష్కలంగా సాగునీరు సరఫరా చేస్తున్నామన్నారు

# తల్లిపాలే శిశువుకు తొలి రక్షణ కవచం

## ధాత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిఅవగాహన ర్యాలీ







కాకినాడ సిటీ ఆగస్టు 4 జి ఎస్ బి వార్త : ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ధాత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం తల్లిపాల ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎం. కిషోర్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అనిత, జిఏవీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి ముఖ్య అతిథులుగా పాల్గొని ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ధాత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అవగాహన ర్యాలీకి వైద్య సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. తల్లిపాల ప్రాధాన్యతను వివరిస్తూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ ఎం. కిషోర్ కుమార్ మాట్లాడుతూ, శిశువుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తల్లిపాలు అత్యంత అవసరమని అన్నారు. ప్రతి తల్లి తన బిడ్డకు పుట్టిన గంటలోపే తల్లిపాలు ఇవ్వడం ప్రారంభించాలని, మొదటి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలే అందించాలని సూచించారు. తల్లిపాలపై సమాజంలో మరింత అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అనిత మాట్లాడుతూ, తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారమని, రోగనిరోధక శక్తిని పెంపొందించడంతో పాటు అనేక వ్యాధుల నుంచి రక్షిస్తాయని తెలిపారు. ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం అందించినా, రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలు కొనసాగించాలని సూచించారు. తల్లులు అపోహలకు లోనుకాకుండా వైద్యుల సూచనలు పాటించాలని కోరారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి మాట్లాడుతూ, తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికే కాకుండా తల్లి ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయని చెప్పారు. ప్రసూతి అనంతరం తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతపై ఆసుపత్రుల్లో ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తున్నామని, ప్రతి కుటుంబం తల్లిపాల ప్రాధాన్యతను గుర్తించి తల్లులకు పూర్తి సహకారం అందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తల్లిపాల ప్రాముఖ్యతపై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించగా, ప్రజలు ఆసక్తిగా వీక్షించారు. అనంతరం తల్లిపాలపై అవగాహన కల్పించే కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ధాత్రి ఫౌండేషన్ ప్రతినిధులు, వైద్యులు, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ -- జోధ్‌పూర్ మధ్య కొత్త ఎక్స్‌ప్రెస్ రైలు ఏర్పాటు చేయండి

### కేంద్ర రైల్వే శాఖ మంత్రికి ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ విజ్ఞప్తి



కాకినాడ సిటీ ఆగస్టు 4 జి ఎస్ బి వార్త : కాకినాడ జిల్లా ప్రజల చిరకాల కోరికను నెరవేర్చే దిశగా కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కీలక చర్యలు చేపట్టారు. ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృషితో ఇటీవల కేంద్ర రైల్వే శాఖ కాకినాడ నుండి పలు ముఖ్య నగరాలకు కొత్త రైళ్లు ఏర్పాటు చేయడంతో పాటు అనేక ప్రత్యేక రైళ్లను రెగ్యులర్ రైళ్లుగా మార్చింది, తాజాగా జిల్లా కేంద్రం కాకినాడ టౌన్ నుండి రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ వరకు కొత్త వారాంత ఎక్స్‌ప్రెస్ రైలును ఏర్పాటు చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవకు విజ్ఞప్తి చేశారు, ఈ మేరకు ఆయన మంగళవారం కేంద్రమంత్రికి లేఖ రాశారు. జిల్లా ప్రజల డిమాండ్ మేరకు ఇప్పటికే ప్రవేశపెట్టిన కాకినాడ టౌన్--హిసార్ వారాంత ఎక్స్‌ప్రెస్ రైలు వల్ల ఉత్తర భారతదేశంతో రైల్వే అనుసంధానం మెరుగుపడిందని, ఇందుకు కేంద్ర రైల్వే శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. అయితే ప్రస్తుతం నడుస్తున్న ఒక్క వారాంత రైలు పెరుగుతున్న ప్రయాణికుల అవసరాలను తీర్చలేకపోతోందన్నారు. ప్రస్తుతం హిసార్ ఎక్స్‌ప్రెస్ ప్రధానంగా జైపూర్ మార్గంలో ప్రయాణిస్తోందని, జోధ్‌పూర్, జైసల్మేర్, బార్మేర్, పాలి, జాలోర్, భగత్ కి కోఠి వంటి పశ్చిమ రాజస్థాన్ ప్రాంతాలకు నేరుగా అనుసంధానం లేదని తెలిపారు. దీంతో ప్రయాణికులు జోదపూర్‌కు చేరుకోవాలంటే జైపూర్, ఢిల్లీ, అహ్మదాబాద్ వంటి జంక్షన్లలో రైళ్లు మార్చుకోవాల్సి వస్తోందని, దీనివల్ల సమయం, ఖర్చు, అసౌకర్యం పెరుగుతున్నాయని వివరించారు. జోధ్‌పూర్ ఉత్తర--పశ్చిమ భారతదేశంలోని ప్రధాన రైల్వే జంక్షన్ కావడంతో అక్కడికి నేరుగా రైలు ఏర్పాటు చేయడం ద్వారా పశ్చిమ రాజస్థాన్ ప్రాంతాలకు సులభమైన రవాణా సౌకర్యం లభిస్తుందని ఎంపీ పేర్కొన్నారు. ఈ ప్రతిపాదిత రైలు ద్వారా కాకినాడ జిల్లాతో పాటు కోనసీమ, ఉమ్మడి తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాలతో పాటు పరిసర ప్రాంతాల ప్రయాణికులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, ప్రజల దీర్ఘకాలిక డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రతిపాదనను సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన ఆమోదించాలని కేంద్ర రైల్వే మంత్రిని ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కోరారు.

## వరి సాగుకు ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన



అడ్డతీగల,(జిఎస్‌బి వార్త)ఆగస్టు4: అడ్డతీగల మండలంలోని వేటమామిడి రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో వరి పంటకు ప్రత్యామ్నాయంగా ఇతర పంటల సాగుపై రైతులకు అవగాహన పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త గోవర్ధన్ మాట్లాడుతూ ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో సాధారణ వర్షపాతం కంటే దాదాపు 30 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని తెలిపారు.రైతులు అధిక నీటి అవసరం ఉన్న వరి పంటపై పూర్తిగా ఆధారపడకుండా అపరాలు,చిరుధాన్యాలు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని అన్నారు. ఆముదం పంటను సాగు చేయడం వల్ల నీటి ఎద్దడిని తట్టుకునే సామర్థ్యం ఉండటంతో పాటు కోతుల బెడద నుంచి కూడా పంటను రక్షించుకోవచ్చని వివరించారు. అనంతరం అడ్డతీగల సహాయ వ్యవసాయ సంచాలకులు సావిత్రి మాట్లాడుతూ రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి జీవ ఎరువులైన రైజోబియం, అజటోబాక్టర్, అజోస్పిరిల్లం, పిఎన్‌బీ వంటి సూక్ష్మజీవ ఎరువులను వినియోగించడం వల్ల భూమి సారవంతం పెరిగి,నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి సిహెచ్.శివ శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో రైతుల అవసరాలకు అనుగుణంగా సుమారు 150 టన్నుల యూరియా నిల్వ అందుబాటులో ఉందని,రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయ శాఖ ద్వారా ఎరువులు పొందవచ్చని తెలిపారు. డిపిఎం రాబిన్ మాట్లాడుతూ రైతులు బహుళ పంటల విధానాన్ని అలవర్చుకోవాలని,ఒకే పంటపై ఆధారపడకుండా వివిధ పంటలను సాగు చేయడం ద్వారా ఏడాది పొడవునా ఆదాయం పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## అడ్డతీగల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు



అడ్డతీగల,(జిఎస్ బి వార్త) ఆగస్టు4: ప్రపంచ తల్లిపాలు వారోత్సవాల సందర్భంగా స్థానిక అడ్డతీగల సామాజిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్యాధికారి పి.మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో తల్లిపాల పై అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి.మహేష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి తల్లి తన బిడ్డకు తల్లిపాలు అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితానికి బలమైన పునాది వేయవచ్చని అన్నారు.తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారం అందించడమే కాకుండా అనేక వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయని వివరించారు. తల్లులు తల్లిపాల ప్రాముఖ్యతను తెలుసుకుని ప్రతి శిశువుకు తప్పనిసరిగా అందించాలని సూచించారు. పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ హర్ష మాట్లాడుతూ, శిశువు జన్మించిన తొలి గంటలో ముర్రుపాలు పట్టించాలని సూచించారు. ముర్రుపాలు శిశువుకు తొలి టీకా వంటివని,అవి రోగనిరోధక శక్తిని పెంచి అనేక ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షిస్తాయని పేర్కొన్నారు. మొదటి ఆరు నెలల పాటు శిశువుకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని,నీరు లేదా ఇతర ఆహార పదార్థాలు ఇవ్వకూడదని తల్లులకు సూచించారు. అలాగే తల్లి పాలు బిడ్డకు ఇవ్వడం వలన రొమ్ము క్యాన్సర్,గర్భాశయ సంబంధిత కొన్ని క్యాన్సర్లు వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం తగ్గుతుందని తెలిపారు.హాస్పిటల్ కౌన్సిలర్ నారే వాసు మాట్లాడుతూ,తల్లిపాలు తాగిన పిల్లల్లో మెదడు అభివృద్ధి మెరుగ్గా జరుగుతుందని, వారి మేధస్సు,రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు,ఆశా కార్యకర్తలు ఆసుపత్రి సిబ్బంది ఊహ,సునీత,శాంతి, వినయ్ ఇతర వైద్య,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద మాడవీధులు విస్తరణకు గ్రామస్తులతో సమావేశం



ఆత్రేయపురం (జి ఎస్ బి వార్త) ఆగస్టు 4 : భక్తులు రద్దీ దృష్ట్యా మాడవీధులు విస్తరణకు కలెక్టర్ గారు ఆదేశాలు మేరకు గ్రామస్తులతో సత్యనారాయణ , దేవాదాయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ వేంద్ర త్రినాథ్ రావు , ఆత్రేయపురం తాసిల్దార్ రామచంద్ర మూర్తి , ధర్మకర్తల సభ్యులు, ఆలయ డిప్యూటి కమిషనర్ నల్లం సూర్యచక్రధర రావు సమావేశం నిర్వహించారు... ఆలయానికి వచ్చే భక్తుల రద్దీ దృష్ట్యా మాడవీధులు విస్తరణకు గ్రామస్థులు సహకరించాలని అధికారులు వారిని కోరడం జరిగినది.



## జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాక్సినేషన్ కార్యక్రమం



అనపర్తి, ఆగస్టు 4 ( జి ఎస్ బి వార్త ) తూర్పుగోదావరి జిల్లా అనపర్తిలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, ఓల్డ్ టౌన్లో మంగళవారం విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 5 సంవత్సరాలు నిండిన విద్యార్థులకు డి.టి. పి (డిఫ్తీరియా, కోరింత దగ్గు, ధనుర్వాతం నివారణ), 10 సంవత్సరాలు నిండిన విద్యార్థులకు టి .డి . (ధనుర్వాతం, డిఫ్తీరియా నివారణ), అలాగే 16 సంవత్సరాలు నిండిన విద్యార్థులకు టి .డి . వ్యాక్సిన్‌ను అందించారు. పాఠశాలలోని 5వ తరగతి, 10వ తరగతి విద్యార్థులు కలిపి సుమారు 100 మంది ఈ వ్యాక్సినేషన్‌ను పొందారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. సుజాత మాట్లాడుతూ, వ్యాధులు రాకముందే వ్యాక్సినేషన్ ద్వారా నివారణ చర్యలు తీసుకోవడం ఎంతో అవసరమని, వ్యాక్సిన్లు పిల్లలను తీవ్రమైన అంటువ్యాధుల నుండి రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. అలాగే విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది టి. అచ్చిమాంబ (ఏ .ఎన్ .ఎమ్ .), బి. నిర్మల (ఎమ్ ఐ హెచ్ బి ), ఎ. శ్రీనివాసరావు , ఆశా కార్యకర్తలు జె. నీలిమ, కె. మణి, వి. రాజకుమారి, టి. అనురాధలు బాధ్యతాయుతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. సుజాత, ఫస్ట్ అసిస్టెంట్ జి. సత్తిరెడ్డి, ఉపాధ్యాయ బృందం, ఎస్.ఎం.సి. చైర్మన్, సభ్యులు,విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

RNI AP BIL14872/2024
వార్త
గోదావరి స్పెషల్ బులిటెన్


# ట్రాఫిక్, సైబర్ నేరాలు, మహిళా భద్రతపై పోలీసుల అవగాహన కార్యక్రమం



కాకినాడ సిటీ ఆగస్టు 4 జి ఎస్ బి వార్త : కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ డా. ఎమ్. కిషోర్ కుమార్ పర్యవేక్షణలో జగన్నాథపురం, చర్చ్ స్క్వేర్ సెంటర్ వద్ద ఉన్న సెయింట్ జోసెఫ్ కాన్వెంట్ స్కూల్‌లో విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాలు, మహిళా భద్రతపై కాకినాడ ట్రాఫిక్-1 పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్-1 ఇన్స్‌పెక్టర్ ఎన్. రమేష్, సిబ్బంది విద్యార్థులకు పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రోడ్డు దాటేటప్పుడు ఇరువైపులా చూసి, ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద రెడ్ లైట్ పడినప్పుడు జీబ్రా క్రాసింగ్ పైనుండి మాత్రమే రోడ్డు దాటాలి. ఆటోలలో పరిమితికి మించి (విద్యార్థులు 6ం1, పెద్దలు 3ం1) ప్రయాణించకూడదు. ఆటో డ్రైవర్లకు ఇరువైపులా లేదా వెనుక వైపు ప్రమాదకరంగా కూర్చోకూడదు. బస్సుల్లో ఫుట్‌బోర్డ్ ప్రయాణం చేయరాదు. మైనర్లు వాహనాలు నడపడం చట్ట విరుద్ధం. ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్లు ప్రాణాంతకమని హెచ్చరించారు.?ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం లేదా రోడ్డు దాటడం చేయకూడదని విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు తెలియజేయాలని సూచించారు. ట్రాఫిక్ సంకేతాలైన మెండేటరీ, కాషనరీ, ఇన్ఫర్మేటరీ బోర్డుల ఉపయోగాలను వివరించారు. రోడ్డు ప్రమాద బాధితులకు సకాలంలో సాయం చేసే 'గుడ్ సమారిటన్'లకు కలెక్టర్ చేతుల మీదుగా ?25,000 నగదు బహుమతి అందజేస్తారని తెలిపారు.?ఈవ్-టీజింగ్, వేధింపులు, స్టాకింగ్ ఎదురైతే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని, మహిళలకు చట్టపరమైన ప్రత్యేక రక్షణలు ఉన్నాయని స్పష్టం చేశారు.?ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ లోన్ యాప్స్, పార్ట్ టైమ్ జాబ్ స్కామ్స్, డిజిటల్ అరెస్టుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆపద సమయంలో 112, 1930, 1972 హెల్ప్‌లైన్ నంబర్లను ఉపయోగించుకోవాలని అవగాహన కల్పించారు.

# కుతుకులూరు పీహెచ్ సి లో ఆకస్మిక తనిఖీ



అనపర్తి ఆగస్టు 4 (జిఎస్ బి వార్త ) : ఎమ్మెల్యే నల్లబెల్లి రామకృష్ణారెడ్డి మంగళవారం అనపర్తి మండలంలోని కుతుకులూరు ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న పేషెంట్లను వైద్యసదుపాయాల గురించి ఆరా తీశారు. డాక్టర్లు, సిబ్బంది అందుబాటు గురించి, ట్రీట్మెంట్ చేస్తున్న విధానం గురించి పేషెంట్లను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. వైద్యసౌకర్యాల గురించిమందుల అందుబాటు గురించి సిబ్బందిని ప్రశ్నించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా వ్యవహరించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

# కోరంగిలో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ.



కాకినాడ సిటీ ఆగస్టు 4 జి ఎస్ బి వార్త : కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ-సర్వే కార్యక్రమం భాగంగా రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం మంగళవారం తాళ్లరేవు మండలం, కోరంగి గ్రామంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మరియు ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు, నియోజకవర్గ పరిశీలకులు సుంకర పావని, తాళ్లరేవు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ధూళిపూడి వెంకటరమణ, తాళ్లరేవు మండల తహసీల్దార్ పాల్గొని రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా మొత్తం 1,069 మంది రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రీ-సర్వే ద్వారా భూ రికార్డులను పూర్తిగా పారదర్శకంగా రూపొందించి రైతుల భూ హక్కులకు శాశ్వత భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు రైతుల భూ యాజమాన్యానికి అధికారిక గుర్తింపుగా నిలుస్తాయని, భవిష్యత్తులో భూ వివాదాల పరిష్కారానికి కూడా ఇవి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వం నిరంతరం కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు, గ్రామ ప్రజలు మరియు మీడియా మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి తెదేపా సహాయం

సామర్లకోట, ఆగస్టు 4, జి ఎస్ బి వార్త : సామర్లకోట అమ్మణమ్మ అపార్ట్మెంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిన అగ్నిప్రమాదంలో బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్ అన్నారు. బాధిత కుటుంబానికి మంగళవారం స్థానిక నేతలతో కలిసి రూ.16వేలు నగదు, 25 కిలోల బియ్యం, కిరాణా సామగ్రి, దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లి రెడ్డి ప్రసాద్, వెంకట గణేశ్, శివకుమార్, ముసలయ్య, సత్తిబాబు, రవికుమార్ పాల్గొన్నారు.



# వీఆర్ఓ ఏకపక్ష వైఖరిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

## కాకినాడ రూరల్ వివాదాస్పద భూమి వద్ద బాధితుల నిరసన




కాకినాడ రూరల్, ఆగస్టు 4 జి ఎస్ బి వార్త : కాకినాడ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో వీఆర్ఓ వైఖరిపై బాధితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. మంగళవారం వివాదాస్పద భూమి వద్ద బాధితులు విలేకరులతో మాట్లాడుతూ తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. తిమ్మాపురం గ్రామానికి చెందిన ముమ్మిడి లక్ష్మి, వరలక్ష్మిలకు కాకినాడ రూరల్ మండలం, తిమ్మాపురం పరిధిలోని సర్వే నంబర్ 166 స్థలానికి సంబంధించి భూ వివాదం ఉంది. ఈ సమస్య పరిష్కారం కోసం వారు 2024లోనే అధికారులకు అర్జీ ఇచ్చారు. అయితే, స్థానిక వీఆర్ఓ నూన్నా సత్యనారాయణ తమ పిటిషన్‌పై ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, విచారణ జరపకుండా ఏకపక్షంగా వ్యవహరించారని బాధితులు కుమారులు ఆరోపించారు. కార్లచర్ల చంద్రిక అనే వ్యక్తికి అనుకూలంగా మద్దతుగా నిలిచి ఆమెకు పాస్‌బుక్ ఇప్పించారని పేర్కొన్నారు. ఈ అక్రమ కేటాయింపుపై వీఆర్ఓను ప్రశ్నించగా నాకేం సంబంధం లేదంటూ బాధ్యతారాహిత్యంగా సమాధానం ఇచ్చారని, అందుకే ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించి, ఏకపక్షంగా వ్యవహరించిన వీఆర్ఓ నూన్నా సత్యనారాయణపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి. తమ అర్జీపై పూర్తిస్థాయి విచారణ పూర్తయ్యే వరకు సదరు భూమిపై పంటలు వేయకుండా, ఎలాంటి క్రయవిక్రయాలు లేదా రిజిస్ట్రేషన్ లావాదేవీలు జరగకుండా వెంటనే నిలుపుదల ఉత్తర్వులు జారీ చేయాలి.రికార్డులను పునఃపరిశీలించి తమ భూమికి సంబంధించి తమకు త్వరితగతిన న్యాయం చేయాలని జిల్లా యంత్రాంగాన్ని బాధితులు వేడుకున్నారు.

# రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ



ఐ. పోలవరం ఆగస్ట్ 04 ( జియస్ బి వార్త)కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ-సర్వే కార్యక్రమం భాగంగా రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం ఈరోజు ఐ. పోలవరం మండలం ఎదుర్లంక గ్రామంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు, మాజీ శాసనసభ్యులు చెల్లి వివేకానంద ఐ. పోలవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సాగిరాజు సూరిబాబు రాజు మండల ఎమ్మార్వో పాల్గొని లబ్ధిదారులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యుల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల భూ హక్కులకు భరోసా కల్పిస్తూ పారదర్శక భూ రికార్డుల నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు రైతులకు శాశ్వత భద్రతను కల్పించే ముఖ్యమైన పత్రాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు, గ్రామ ప్రజలు కార్యకర్తలు అధిక సంఖ్యలో సంఖ్యలో పాల్గొన్నారు.

# మండలంలో ప్రజలకు త్రాగడానికి నీరు దొరకటం లేదు

## కానీ మద్యం నిత్యం అందుబాటులో..

### ఐ. పోలవరం మండలంలో విచ్చలవిడిగా బెల్టుషాపులు...

బాటిల్ కోటర్ పై 10 నుంచి 20 రూపాయలు లోకల్ స్టాంప్ వేసి మరి వసూలు...




ఐ. పోలవరం ఆగస్ట్ 04 ( జియస్ బి వార్త)ఐ పోలవరం మండలంలో అక్రమ బెల్ట్ షాపులు విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుపుతున్నారని గుడి బడి అని తేడా లేకుండా బెల్టు షాపులు విచ్చలవిడిగా కొనసాగిస్తున్నారు కొన్ని గ్రామాల్లో మహిళలు పిల్లలు చాలా ఇబ్బందులకు ఈ బెల్టు షాపులు వల్ల గురవుతున్నారు సంబంధిత అధికారులు కనీసం పట్టించుకోకుండా మామూళ్ల మత్తులో జోగుతున్నారని ఇష్టానుసారంగా మద్యాన్ని వీధికి రెండు షాపులు చొప్పున ఇచ్చి అధిక మొత్తంలో రేట్లు ను పెంచి ప్రజల కష్టాన్ని దోసుకుంటున్నారని సంబంధిత ఎక్సైజ్ అధికారులు నిమ్మకు నీరు ఎత్తకుండా చోద్యం చూస్తున్నారు అని ఈ విషయమై త్వరలో కలెక్టర్ గారికి ఫిర్యాదు చేస్తామని అన్నారు ఈ అక్రమ బెల్ట్ షాపులపై చర్యలు తీసుకుని వెంటనే రద్దు చేయకపోతే వీటిపై ఉద్యమం చేపడతామని అని ఐ పోలవరం మండలం మాల మహానాడు అధ్యక్షులు రేవు శ్రీను హెచ్చరించారు

# త్రాగునీటి సరఫరా పై వైసీపీ నేతలు ఆగ్రహం

సామర్లకోట, ఆగస్టు 4, జి ఎస్ బి వార్త : సామర్లకోట పట్టణంలో త్రాగినీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారు నేరుగా మంగళవారం ఉండూరు రోడ్డులోని రక్షిత మంచినీటి సరఫరా పంపు హౌసును సందర్శించారు. మాజీ కౌన్సిలర్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గా సురేష్ కుమార్, మాజీ కౌన్సిలర్లు నేతల హరిబాబు, కో ఆప్సన్ సభ్యులు మన్యం చంద్రరావు, కౌన్సిలర్ కరణం రాజ్ కుమార్, సేపెని సురేష్ , వైసిపి నాయకులు ఇరుసుమళ్ళ సాయి, చిట్టిమాని శ్రీనివాస్, తదితరులు వాటర్ పంపు హౌస్ను పరిశీలించారు. త్రాగునీటి సరఫరా ఎందుకు జరగ లేదని సిబ్బందిని ప్రశ్నించగా, విద్యుత్ సరఫరా లేదని చెప్పటంతో జనరేటర్ ఎందుకు వెయ్యలేదని ప్రశ్నించారు. జనరేటర్ లో డీజిల్ లేదని చెప్పటం ప్రాధాన్యతను సంతరించుకుంది. మున్సిపల్ కమిషనర్ కనకారావును వారు ఫోన్ ద్వారా ప్రశ్నించారు. కమిషనర్ పంపు హౌస్ ప్రాంతాన్ని సందర్శించారు. సిబ్బంది తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు మంచినీటిని సరఫరా చేయకుండా ఇలా చేయటం దారుణం అంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది తీరు మార్చుకుని ప్రజలకు ప్రతిరోజు రక్షిత మంచినీరు అందించాలని వారు కోరారు.



# పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో ప్రతి మంగళవారం అన్నదానం

## తుమ్మలపల్లి రమేష్

## డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా 500 మందికి ఉచిత భోజనం



జగ్గంపేట, ఆగస్టు 04: జి ఎస్ బి వార్త : జగ్గంపేట పట్టణంలోని పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా మంగళవారం సుమారు 500 మందికి ఉచిత భోజనం అందించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ, ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ప్రతి మంగళవారం నిరుపేదలు, కార్మికులు, అవసరమైన వారికి అన్నదాన కార్యక్రమాన్ని నిరంతరంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. సమాజానికి సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగిస్తామని అన్నారు. అనంతరం తుమ్మలపల్లి రమేష్ స్వయంగా భోజనం వడ్డించి, ప్రజలతో ఆప్యాయంగా మమేకమయ్యారు. ఈ కార్యక్రమం లో మాదారపు వీరబాబు, మరిసే రామకృష్ణ, గంధం శ్రీను,గాది నాగరాజు,ముత్యాల శ్రీను, గండికోట శ్రీను, ,డ్రిల్ మాస్టారు, పులి ప్రసాద్,గండికోట నాగేంద్ర,వీరమహిళలు మహేంద్రవాడ ఈశ్వరి, కొయ్యల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# హాస్టల్ నిర్మాణం ఎప్పుడు ప్రారంభిస్తారు

## రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆంధ్ర రాష్ట్ర ఇంచార్జ్ పులి ప్రసాద్ డిమాండ్



జగ్గంపేట ఆగస్టు 4 జి ఎస్ బి వార్త :- జగ్గంపేట లో ఉన్నటువంటి సాంఘిక సంక్షేమ శాఖ బాలుర ప్రత్యేక వసతి గృహం హాస్టల్ ఎప్పుడు నిర్మిస్తారు అని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆంధ్ర రాష్ట్ర ఇన్చార్జ్ పులి ప్రసాద్ డిమాండ్ చేశారు జగ్గంపేటలో ఎస్సీ బాయ్స్ హాస్టల్ 1982 సంవత్సరంలో స్థాపించినారు 1984 సంవత్సరంలో ప్రారంభించినారు ఇప్పటికీ 42 సంవత్సరాలు గడుస్తుంది కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే శిథిల అవస్థలో ఉన్నటువంటి హాస్టలను ఖాళీ చేయించి రెండు సంవత్సరాలు గడుస్తుంది హాస్టల్ ఇంటిగ్రేట్ టైపులో మూడు హాస్టల్లో కలిపి నిర్మిస్తానని స్థానిక శాసనసభ్యులు హామీ ఇచ్చినారు హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా హాస్టల్ నిర్మాణం చేపట్టలేదు దీనికి కారణం జగ్గంపేట మెయిన్ సెంటర్లో ఎస్సీ ఎస్టీ హాస్టల్ ఉండడం ఏమిటని ఎక్కడో ఊరి చివరన చెరువులో హాస్టల్ నిర్మించడం కోసం ప్రయత్నం చేస్తున్నారు ఇప్పుడు ఉన్నటువంటి హాస్టల్ స్థలము వాళ్ల కార్యకర్తలకు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి ఎస్సీ ఎస్టీ బీసీ పిల్లలే కదా వారు ఎక్కడున్నా పరవాలేదు అనే ఉద్దేశంతోటి ఈ ప్రయత్నం జరుగుతుంది దానిలో భాగంగా సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి జగ్గంపేట శిథిలావస్థలో అటువంటి స్థలము మరియు హై స్కూల్ వెనుక ఉన్న స్థలము పరిశీలించి మెయిన్ రోడ్ లో ఉన్నటువంటి స్థలాన్ని రాజకీయ నాయకులకు అప్పగించడానికి ప్రయత్నం చేస్తున్నారు. బాలుర హాస్టల్ కొరకు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు స్టేట్ ఫర్ సోషల్ జస్టిస్ కేంద్ర మంత్రివర్యులు రాందాస్ అథవాలే గారి దృష్టిలో పెట్టగా 2024 -2025 వార్షిక బడ్జెట్లో హాస్టల్ నిర్మాణానికి పి యం ఎ జె ఎ వై నుండి నిధులు మంజూరు చేయించినారు స్థానిక శాసనసభ్యులు ఇప్పటికి వాటి కొరకు మాట్లాడకుండా ఎస్సీ పిల్లలే కదా ఎక్కడున్నా ఒకటే అని చెరువు ప్రక్కన స్థలాన్ని పరిశీలించి హాస్టల్ నిర్మాణానికి కృషి చేస్తున్నారు దీనిని వ్యతిరేకిస్తున్నాము అవసరమైతే దీనిపై పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతున్నామని పులి ప్రసాద్ అన్నారు

# శాశ్వత పిండ ప్రధాన మండపం కోరుతూ డిసిసిబి చైర్మన్ కు వినతి



సామర్లకోట, ఆగస్టు 4, జి ఎస్ బి వార్త : సామర్లకోటలోని పంచారామ క్షేత్రమైన శ్రీ కుమారరామ భీమేశ్వరస్వామి దేవస్థానం వద్ద శాశ్వత పిండప్రదాన మండపాన్ని నిర్మించాలని కోరుతూ శ్రీ కుమారరామ భీమేశ్వరస్వామి బ్రాహ్మణ సేవా సంఘం ప్రతినిధులు కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు)కు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు, పురోహితులు, అర్చకులు పాల్గొని వారి సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ సామర్లకోటలోని శ్రీ కుమారరామ భీమేశ్వరస్వామి ఆలయం దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన పంచారామ క్షేత్రాల్లో ఒకటని తెలిపారు. ప్రతి సంవత్సరం భక్తులు పెద్ద సంఖ్యలో పిండప్రదానాలు నిర్వహించేందుకు ఆలయానికి వస్తుంటారని, ముఖ్యంగా 2027 జూన్‌లో జరగనున్న గోదావరి పుష్కరాల సందర్భంగా లక్షలాది మంది భక్తులు విచ్చేసే అవకాశం ఉన్నందున ముందస్తుగా శాశ్వత పిండప్రదాన మండపాన్ని నిర్మించాలని కోరారు. గోదావరి కాలువలో ప్రవహించే పవిత్ర జలాలతో, భీమేశ్వరస్వామి వారి కోనేరు సమీపంలో శాశ్వత పిండప్రదాన మండపం ఏర్పాటు చేస్తే భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పితృకార్యాలు నిర్వహించుకునే అవకాశం ఉంటుందని వారు వివరించారు. ఈ నిర్మాణం వల్ల భవిష్యత్తులో పుష్కరాలు సహా అన్ని పర్వదినాల్లో భక్తులకు ఎంతో సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు. వినతిని స్వీకరించిన డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి స్పందిస్తూ సంబంధిత అధికారులతో చర్చించి ఈ సమస్యకు త్వరితగతిన పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ స్థాయిలో అవసరమైన చర్యలు చేపట్టేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమార రామ భీమేశ్వర బ్రాహ్మణ సేవా సంఘ అధ్యక్షులు ఓలేటి పార్వతీశం, ఉపాధ్యక్షులు బుజ్జి, సహాయ కార్యదర్శి బోనాల సురేష్, చీమల కొండ గోపాలం, అప్పల శివ వెంకట ఫణీంద్ర, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాధం శెట్టి శ్రీనివాస్ ,పెద్దాపురం పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు పోలమరశెట్టి సత్తిబాబు, మాజీ కౌన్సిలర్ ఓబిలి శెట్టి గున్ని, గౌరవ అధ్యక్షులు కతారి శ్రీను, యువత అధ్యక్షుడు తమనర లక్ష్మణ్ దివాకర్, త్రిపురగిరి చంద్రముఖి,బెందులూరి స్వామి, అల్లం కుమార్, ధరణికోట యోహాన్, వృద్ధి సురేంద్ర, ఖండవల్లి సత్యనారాయణ, చిన్ని రాజా, సకురు కనకరవు, శ్రీనివాస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



# సినీ కబుర్లు


## టాలీవుడ్‌లో మూడోతరం స్టార్ల ఎంట్రీపై ఉత్కంఠ




తెలుగు చిత్రసీమలో స్టార్ల కుటుంబ వారసత్వానికి సుదీర్ఘమైన చరిత్ర ఉంది. మహానటుల కాలం నుంచి ప్రారంభమైన ఈ సినీ ప్రయాణం నేడు మూడో తరానికి చేరుకుంది. నందమూరి, అక్కినేని, ఘట్టమనేని, మెగా, దగ్గుబాటి కాంపౌండ్‌ల నుంచి వస్తున్న ఈ తరం నటులు కేవలం ప్రాంతీయ స్థాయిలోనే కాకుండా పాన్-ఇండియా రేంజ్‌లో టాలీవుడ్ జెండాను మోస్తున్నారు. ఇప్పటికే కొందరు మూడోతరం నటులు టాలీవుడ్‌ను ఏలుతుండగా.. మరికొందరు వారసులు వెండితెరపైకి అడుగుపెట్టడానికి సన్నాహాలు చేసుకుంటున్నారు. నందమూరి - అక్కినేని వంశాల నుంచి మూడోతరం ఇప్పటికే టాలీవుడ్‌లో బలమైన ముద్ర వేసింది. నందమూరి తారకరామారావు వంశం నుంచి గ్లోబల్ స్టార్‌గా ఎదిగిన జూనియర్ ఎన్టీఆర్, అలాగే ఇటీవలే తెరకు పరిచయం అయిన తొలి అడుగుల ఘట్టమనేని హీరో జయకృష్ణ (సూపర్‌స్టార్ కృష్ణ మనువడు) తదితరులు ఈ తరం బాధ్యతలను భుజాన వేసుకున్నారు. మరోవైపు అక్కినేని నాగేశ్వరరావు మూడోతరం వారసులుగా నాగచైతన్య, అఖిల్ అక్కినేనిలు తమదైన రీతిలో హీరోలుగా కొనసాగుతున్నారు. ఇక నందమూరి బాలకృష్ణ కుమారుడు మోక్షజ్ఞ అరంగేట్రంపై సినీ వర్గాల్లో.. అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. మెగా-అల్లు కాంపౌండ్‌ల వారసత్వ వృక్షాన్ని పరిశీలిస్తే.. కీ.శే అల్లు రామలింగయ్య గారిని మొదటి తరంగా భావిస్తే, రెండో తరంలో చిరంజీవి.. పవన్ కళ్యాణ్ .. అల్లు అరవింద్ (నిర్మాతగా) తమ సత్తా చాటారు. ఇక మూడో తరంలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ , ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఇప్పటికే భారతీయ చిత్రసీమలో అత్యున్నత రికార్డులను తిరగరాస్తూ అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. ఈ క్రమంలోనే పవన్ కళ్యాణ్ కుమారుడు అకీరా నందన్ కూడా మూడో తరం వారసుడిగా ఎంట్రీ ఇవ్వడానికి ఆస్కారం ఉండగా... అధికారిక ప్రకటన కోసం మెగా అభిమానుల్లో ఊహాగానాలు, ఉత్సాహం తీవ్రస్థాయికి చేరాయి. సూపర్ స్టార్ కృష్ణ నుంచి ఘట్టమనేని వారసత్వాన్ని మహేష్ బాబు రెండో తరంలో శిఖరాగ్రానికి తీసుకెళ్లగా.. ఆయన కుమారుడు గౌతమ్ ఘట్టమనేని మూడో తరం ప్రతినిధిగా సినీ వర్గాల దృష్టిని ఆకర్షిస్తున్నారు. ప్రస్తుతం గౌతమ్ విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నా.. ఇటీవల గ్లోబల్ మూవీ ఈవెంట్లలో కనిపిస్తూ ఆకట్టుకుంటున్నారు. చదువు పూర్తయిన తర్వాత గౌతమ్ టాలీవుడ్ ఎంట్రీపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని అభిమానులు భావిస్తున్నారు. మరికొందరు మూడోతరం నటులను పరిశీలిస్తే.. దగ్గుబాటి రామానాయుడు మూడోతరం వారసుడిగా దగ్గుబాటి రానా ఇప్పటికే నటుడిగా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందారు. వీరితో పాటు కృష్ణంరాజు కాంపౌండ్ నుంచి ప్రభాస్ (రెండో/ మూడో తరం పరిధి), నందమూరి కాంపౌండ్ నుంచి మూడో తరంలో కళ్యాణ్ స్టార్లుగా తమ పరంపరను కొనసాగిస్తున్నారు. ప్రస్తుత జెన్ జెడ్ వారసులు కొందరు ఇంకా చదువులను కొనసాగిస్తూ.. నట శిక్షణ పొందుతుండటంతో వీరి ఆరంగేట్రంపై సోషల్ మీడియాలో నిరంతరం చర్చలు సాగుతున్నాయి. త్వరలోనే వీరి నుంచి అధికారిక ప్రకటనలు వెలువడే అవకాశం ఉంది. ఈ మూడోతరం నటవారసుల రాకపై ఇప్పటికే సినీవర్గాలు సహా ఆడియెన్ లో సర్వత్రా ఆసక్తి నెలకొంది. టాలీవుడ్‌లోని ఇప్పటికే స్థిరపడిన మూడోతరం టాప్ హీరోలు: జూనియర్ ఎన్టీఆర్ (నందమూరి వంశం) రామ్ చరణ్ (మెగా కాంపౌండ్) అల్లు అర్జున్ (అల్లు/మెగా కాంపౌండ్) రానా దగ్గుబాటి (దగ్గుబాటి కాంపౌండ్) నాగచైతన్య (అక్కినేని/దగ్గుబాటి వంశం) అఖిల్ అక్కినేని (అక్కినేని వంశం) నందమూరి కళ్యాణ్ రామ్ (నందమూరి వంశం) ఎంట్రీకి సిద్ధమవుతున్న లేదా చర్చల్లో ఉన్న మూడోతరం వారసులు: మోక్షజ్ఞ (నందమూరి బాలకృష్ణ కుమారుడు) అకీరా నందన్ (పవన్ కళ్యాణ్ కుమారుడు) గౌతమ్ ఘట్టమనేని (మహేష్ బాబు కుమారుడు) నందమూరి జయకృష్ణ (ఎన్టీఆర్ మనవడు ఇటీవలే ఎంట్రీ ఇచ్చాడు)

## రికార్డులే రికార్డులు: మ్యూజిక్ రైట్స్‌తో కోట్లు కొల్లగొడుతున్న భారీ ప్రాజెక్టులు!

భారతీయ చిత్ర పరిశ్రమలో సినిమాల డిజిటల్, శాటిలైట్ హక్కులతో పాటు ఆడియో (మ్యూజిక్) రైట్స్‌కు విపరీతమైన క్రేజ్ పెరుగుతోంది. ఒకప్పుడు నామమాత్రపు ధరలకు అమ్ముడయ్యే మ్యూజిక్ ఆల్బమ్‌లు.. నేడు ఓటీటీలు, మ్యూజిక్ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌ల పోటీతో వందల కోట్ల బిజినెస్ సాధిస్తున్నాయి. ముఖ్యంగా ఇటీవలి కాలంలో భారీ బడ్జెట్ సినిమాలు తమ ఆడియో హక్కుల ద్వారా నాన్-థియేట్రికల్ రెవెన్యూలో సరికొత్త చరిత్ర సృష్టిస్తూ.. చిత్ర నిర్మాణ వ్యయంలో పెద్ద మొత్తాన్ని విడుదలకు ముందే రాబడుతున్నాయి. ఈ క్రమంలో అత్యధిక ఆడియో హక్కుల ధరలు దక్కించుకున్న చిత్రాలలో టాప్ 10లో ఉన్న వాటి గురించి చర్చ సాగుతోంది. ఇటీవల రణబీర్ కపూర్ నటించిన -రామాయణం- ఫ్రాంచైజీ ఈ జాబితాలో మొదటి స్థానంలో నిలిచింది. నితీష్ తివారీ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ పౌరాణిక దృశ్యకావ్యం రెండు భాగాలకు కలిపి ఏకంగా రూ. 75 కోట్ల భారీ ధరకు ఆడియో హక్కులు అమ్ముడయ్యాయి. దీని తర్వాత ధురంధర్ 2 అత్యంత భారీ ధర దక్కించుకుని రెండవ స్థానాన్ని కైవసం చేసుకోగా.. తాజాగా బాలీవుడ్ సూపర్‌స్టార్ షారూఖ్ ఖాన్ నటిస్తున్న -కింగ్- చిత్రం ఈ జాబితాలో మూడవ స్థానంలో నిలిచింది. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న -కింగ్- సినిమా ఆడియో హక్కులను దక్కించుకోవడానికి సోనీ మ్యూజిక్, టీ-సిరీస్, సరేగమ వంటి దిగ్గజ సంస్థలు తీవ్రంగా పోటీ పడ్డాయి. ఆఖరికి రూ. 50 కోట్ల రికార్డు ధరకు ఒక ప్రముఖ లేబుల్ ఈ ఆల్బమ్‌ను సొంతం చేసుకుంది. ఒకే ఒక్క భాగానికి (సింగిల్ ఫిల్మ్)





గాను ఈ స్థాయిలో రూ. 50 కోట్లు పలకడం నాన్-థియేట్రికల్ బిజినెస్‌లో సరికొత్త సంచలనంగా నిలిచింది. సచిన్-జిగర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం 2026 క్రిస్మస్ కానుకగా థియేటర్లలోకి రానుంది కేవలం బాలీవుడ్ చిత్రాలే కాకుండా దక్షిణ భారత (సౌత్) సినిమాలు కూడా ఆడియో రైట్స్ బిజినెస్‌లో తమ ఆధిపత్యాన్ని నిరూపించుకుంటున్నాయి. ఎస్.ఎస్. రాజమౌళి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు ఆర్ఆర్ఆర్, బాహుబలి 2 చిత్రాలతో పాటు రాక్ స్టార్ అనిరుధ్ సంగీతం అందించిన రజనీకాంత్ -జైలర్-, దళపతి విజయ్ -గోట్-, జూనియర్ ఎన్టీఆర్ -దేవర- వంటి సౌత్ పాన్-ఇండియా చిత్రాలు రూ. 25 కోట్ల నుండి రూ. 35 కోట్ల రేంజ్‌లో ఆడియో హక్కుల ద్వారా సంచలన లాభాల్ని అందించాయి. తమిళ మార్కెట్లో తెలుగు యువనిర్మాత బిగ్ ప్లాన్స్ భారతీయ చలనచిత్ర వాణిజ్యంలో అత్యధిక ధరకు అమ్ముడైన టాప్ ఆడియో డీల్స్‌ను పరిశీలిస్తే.. రామాయణం ఫ్రాంచైజీ (రూ. 75 కోట్లు), ధురంధర్ 2, కింగ్ (రూ. 50 కోట్లు) తొలి మూడు స్థానాల్లో నిలవగా.. వాటి తర్వాత ఆర్ఆర్ఆర్ (రూ. 25-30 కోట్లు), దేవర, పుష్ప 2, జైలర్, గోట్, కల్కి 2898 ఏడి, సలార్ చిత్రాలు నిలిచాయి. నాణ్యమైన సంగీతం, పాన్-ఇండియా అప్పీల్ ఉన్న సినిమాలకు ఆడియో మార్కెట్‌లో ఈ డిమాండ్ మునుముందు రోజుల్లో మరిన్ని రికార్డులను తిరగరాయడం ఖాయంగా కనిపిస్తోంది.

## టాలీవుడ్‌కు బాలీవుడ్ హీరోయిన్ల కొత్త వేవ్..




ఒకప్పుడు బాలీవుడ్ హీరోయిన్లు టాలీవుడ్‌లో కనిపించడం ప్రధానంగా స్టార్ హీరోల సినిమాలకే పరిమితమయ్యేది. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారుతోంది. సౌత్ సినిమా మార్కెట్ పాన్ ఇండియా స్థాయికి విస్తరించిన తర్వాత బాలీవుడ్ హీరోయిన్లు టాలీవుడ్‌ను కేవలం మరో రీజనల్ ఇండస్ట్రీగా కాకుండా, భారీ వ్యాపార అవకాశాలున్న మార్కెట్‌గా చూస్తున్నారని ఇండస్ట్రీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ నేపథ్యంలో జాక్వెలిన్ ఫెర్నాండెజ్ టాలీవుడ్ లో అడుగుపెడుతుందన్న వార్త కూడా అదే మారుతున్న ధోరణికి సంకేతంగా కనిపిస్తోంది పారితోషికంలో గౌరవంలో మారుతున్న హీరోయిన్ల రేంజ్ గత కొన్నేళ్లుగా టాలీవుడ్ ప్రాజెక్టుల బడ్జెట్‌లు, ఓటీటీ డీల్స్, ఓవర్సీస్ మార్కెట్, డబ్బింగ్ వెర్షన్ల ఆదాయం గణనీయంగా పెరిగాయి. ఫలితంగా ఒక సినిమా ఐదు భాషల్లో రిలీజవడం ఇప్పుడు చాలా సాధారణ విషయంగా మారింది. దీంతో బాలీవుడ్ హీరోయిన్లకు టాలీవుడ్ సినిమా అంటే కేవలం తెలుగు ప్రేక్షకులే కాదు, దేశవ్యాప్తంగా ఉన్న మూవీ లవర్స్ చూస్తారనే అభిప్రాయం ఏర్పడింది. మరో ఇంట్రెస్టింగ్ విషయమేంటంటే, ప్రస్తుతం లేడీ ఓరియెంటెడ్ కథలకు కూడా నిర్మాతలు భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారు. యాక్షన్, థ్రిల్లర్, సర్వైవల్, సైకాలజికల్ డ్రామా వంటి జానర్లలో హీరోయిన్ సెంట్రిక్ సినిమాలకు ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు మంచి డిమాండ్ చూపిస్తున్నాయి. థియేట్రికల్ మార్కెట్‌తో పాటు డిజిటల్ రైట్స్, శాటిలైట్, విదేశీ రిలీజ్‌ల ద్వారా రికవరీ సాధ్యమవుతుండటంతో ఈ తరహా ప్రాజెక్టులు బిజినెస్ పరంగా కూడా ఎట్రాక్టివ్ గా మారాయి. పాన్ ఇండియా ఫార్ములాలో హీరోయిన్ సెంట్రిక్ సినిమాలు కూడా ఇప్పుడు కొత్త పరీక్షను ఎదుర్కొంటున్నాయి. ఒక స్టార్ హీరో లేకుండానే భారీ స్థాయిలో సినిమా నిర్మించడం రిస్క్ అయినప్పటికీ, బలమైన కథ, విజువల్ స్కేల్, అంతర్జాతీయ ప్రమాణాల సాంకేతికత ఉంటే ప్రేక్షకులను ఆకర్షించే అవకాశాలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా లేడీ ఓరియెంటెడ్ యాక్షన్ థ్రిల్లర్లు కొత్త మార్కెట్‌ను సృష్టించే సామర్థ్యం కలిగి ఉన్నాయని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పరిణామాలన్నింటిని కలిపి చూస్తే, టాలీవుడ్‌కు బాలీవుడ్ హీరోయిన్ల రాక అనేది కేవలం కాస్టింగ్ డెసిషన్ మాత్రమే కాదు. ఇది సౌత్ సినిమా మార్కెట్ జాతీయ స్థాయిలో పెరుగుతున్న ప్రభావానికి, కంటెంట్ ఓరియెంటెడ్ కమర్షియల్ సినిమాల వైపు ఇండస్ట్రీ మారుతున్న దిశకు ప్రతిబింబంగా కనిపిస్తోంది. రాబోయే రెండుమూడేళ్లలో ఈ ట్రెండ్ మరింత వేగం పుంజుకునే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.



GODAVARI BHAVISHATH

# VAARTHA

GODAVARI SPECIAL BULLITIN

## Odisha Announces Rs 110 Crore Flood Relief Package



Bhubaneswar: The Odisha government on Monday announced an initial relief package of Rs 110 crore for families affected by the recent floods, with Chief Minister Mohan Charan Majhi directing district administrations to ensure the speedy disbursement of assistance to those who have suffered losses. The package will provide immediate support for flood victims, including compensation for damaged houses, crop losses, and livestock deaths. The announcement comes at a time when thousands of families across several districts are struggling to rebuild their lives after swollen rivers inundated villages, destroyed standing crops, and disrupted livelihoods. "Relief should reach the affected people without any delay," Mr Majhi told officials while reviewing the flood situation. He directed field-level officials to expedite the assessment of damages and extend assistance to eligible beneficiaries on a priority basis. The state government had earlier released Rs 26 crore during the peak of the flood crisis for rescue and relief operations. The funds were utilised for evacuation, temporary shelter arrangements, food distribution, and emergency assistance to displaced families.

Officials said the Rs 110 crore package is only an initial measure, and a comprehensive assessment of losses is underway across the affected districts. Additional financial assistance will be provided after the completion of the survey, based on the extent of damage suffered by individuals and communities. Meanwhile, the flood situation in Odisha showed signs of improvement on Monday, with water levels in major rivers gradually receding. The Water Resources Department closed four more sluice gates of the Hirakud Dam, bringing the number of open gates down to 13 as inflows into the reservoir declined.

"Water levels in most rivers are receding, and the flood situation has improved considerably," Mr Raut said, adding that some low-lying areas remained waterlogged and vulnerable locations were under close watch. The Mahanadi river system, which bore the brunt of the recent flooding, continues to be monitored closely by authorities. District administrations have been asked to maintain vigilance until complete normalcy is restored. The regulated release of water from the Hirakud Dam is aimed at balancing reservoir safety with downstream flood management. The gradual closure of the gates marks a significant easing of pressure on the state's flood control machinery after days of intense rainfall and widespread inundation.

## Congress Holds Protest Against Gadkari Over E20 Fuel Row, Demands His Resignation



Mumbai: Maharashtra Youth Congress on Monday held a protest march in Nagpur against the central government's E20 ethanol-blended petrol policy. They also tried to gherao the residence of Union Minister Nitin Gadkari, but were stopped by the police. State Congress president Harshwardhan Sapkal termed the E-20 petrol policy a "major scam" and demanded Mr. Gadkari's resignation. Chanting slogans against the viability of E20 fuel, Youth Congress activists marched from Mahal's Chitnivis Park Square to Union Minister Nitin Gadkari's private residence nearby. Police set up barricades and deployed heavy security along the route, halting demonstrators as they attempted to scale the barriers. Maharashtra Congress president Sapkal also alleged a major financial scam in the implementation of the E-20 ethanol-blended petrol policy. Targeting Prime Minister Narendra Modi, Mr. Gadkari, and Maharashtra Chief Minister Devendra Fadnavis, the Congress leader demanded an apology from the PM and removal of Mr. Gadkari from the Union cabinet. "The rollout of E-20 fuel was advanced prematurely from its original target year of 2030 to benefit select individuals linked to the administration. Vehicle owners across the country are facing widespread mechanical issues and breakdowns due to poor fuel quality. Water is being mixed into petrol instead of ethanol," Mr Sapkal said. Alleging the involvement of middlemen in the"scam", the Congress leader promised that further details would surface soon. Turning to state political developments, the Congress leader claimed that plans are underway to relocate Chief Minister Fadnavis to a central role in Delhi, potentially as the Union Education Minister. Mr. Sapkal alleged that this move is aimed at advancing the agenda of the Rashtriya Swayamsevak Sangh (RSS) regarding educational policy and constitutional changes. He also claimed that internal friction within the ruling Mahayuti coalition is working to diminish Mr. Fadnavis's influence in Maharashtra.

## Ethiopia Landslide Kills 14 at Monastery Ritual, Search Continues for Missing



Addis Ababa: A landslide on Monday triggered by heavy rainfall in Ethiopia's Amhara region killed 14 people and injured seven others, while an unknown number of people remain unaccounted for as search and rescue efforts continue. The landslide occurred at Tsadqane Debre Mitmaq St. Mary Monastery, where hundreds of worshippers had gathered for a holy water cleansing ritual that is popular among people seeking spiritual healing for chronic illnesses.

"The disaster occurred at approximately 7 am, and many of those who died had gathered to receive the holy water," Megabe Hadis Neka Tibeb Ababu, the diocese's general manager, told The Associated Press. He said an unknown number of people are still believed to be trapped beneath the debris. "Of the dead, 11 have already been buried at the monastery, while the remains of the others were sent to their hometowns," he said, adding that it remained difficult to identify some of the victims.

Those who sustained serious injuries were taken to Debre Birhan, the capital of North Shewa Administrative Zone, about 70 kilometres (43 miles) from the monastery. The landslide occurred near a mountain, where massive rocks broke loose and crashed onto the worshippers, worsening the disaster. A team of experts from the local disaster prevention office has been deployed to assist search and rescue operations, the local administration's communications office said in a statement. Mudslides and flooding caused by heavy rainfall have become increasingly common in Ethiopia, particularly during the rainy season, locally known as Kiremt, which typically runs from June to September. In July 2024, a deadly mudslide triggered by heavy rains killed at least 257 people in southern Ethiopia. Earlier this year, more than 100 people also died in a similar mudslide in Gamo, in southern Ethiopia. The Horn of Africa nation has been increasingly affected by extreme weather events linked to climate change. Poor infrastructure, particularly in rural areas, has left many communities highly vulnerable to flooding, landslides and recurring droughts, with limited capacity to respond to such disasters.

## BJP Chief Nabin Promises Review of Bankipur, Datia Bypoll Results



New Delhi: BJP president Nitin Nabin accepted the people's mandate in three assembly bypolls, saying the party will conduct a "thorough introspection" of the election results in Bankipur and Datia seats in Bihar and Madhya Pradesh respectively and work tirelessly to further strengthen their trust with renewed energy. This came after the BJP faced embarrassing defeats in assembly bypolls in Bankipur of Bihar, where Jan Suraaj Party founder Prashant Kishor wrested the seat vacated by the ruling party chief Nitin Nabin. The saffron party also suffered defeat in Madhya Pradesh's Datia assembly seat.

In Gujarat, the BJP retained the Manjalpur assembly seat in Vadodara district, with its candidate Satish Govindbhai Patel defeating his Congress challenger and former minister Bhikhabhai Rabari by 30,630 votes. Bankipur assembly seat in Bihar was last held by Nabin before he resigned as an MLA to take up the national role, thus necessitating the byelection. In a post on X late Monday, Nabin said, "We accept the mandate received in today's three assembly by-elections.

"We will conduct a thorough introspection of the election results in both these areas with complete seriousness, and with renewed energy and determination, we will continue to go among the people and work tirelessly to further strengthen their trust," the BJP chief said. Nabin expressed his "heartfelt gratitude" to the people of Manjalpur assembly constituency in Gujarat for expressing their faith in the BJP. "We extend our warm congratulations to all the dedicated workers and office-bearers of the BJP for this victory," the BJP president added.

## India Hikes Windfall Tax on Diesel, Petrol and Jet Fuel



India on Monday raised windfall taxes on fuel exports, designed to ?ensure sufficient domestic supply and boost state coffers ?at a time when prices remain volatile over the conflict in the Middle East, according to a government order. The export duty ?on petrol has been increased to 3.5 rupees ($0.0367) ?per litre from 2.5 rupees effective immediately, the government ?said. The total duty on diesel exports has been ?raised to 25.5 rupees per litre through a combination of ?two levies from 15.5 rupees a fortnight ago. The tax on aviation fuel has been set at 22 rupees per litre up ?from 14.5 rupees from Monday. India first imposed the windfall ?tax in July 2022 to capture extraordinary gains from soaring oil ?prices, ?collecting 250 billion rupees ($2.62 billion) in 2022. Total collection fell to 130 billion rupees in 2023-24. The levy was scrapped in December 2024, but reintroduced in March 2026 ?after oil prices ?surged during ?the U.S.-Israeli war on Iran. Oil prices have been volatile since the last revision of ?the taxes two weeks ago. The price ?of ?the commodity fell more than 5% on Monday after U.S. President Donald Trump held off on a fresh attack on ?Iran ?in the hope of sealing a ?quick deal.

## అభివృద్ధి, సంక్షేమం తెలుగుదేశంతోనే సాధ్యం

### మండల మాజీ వైస్ ఎంపీపీ బొమ్మిడి సత్యనారాయణ



అన్నవరం, ఆగష్టు -4. : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసి, వారి అభ్యున్నతికి కృషి చేసేది తెలుగుదేశం ప్రభుత్వమేనని శంఖవరం మండల మాజీ వైస్ ఎంపీపీ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొమ్మిడి సత్యనారాయణ పేర్కొన్నారు.ప్రజల అభిప్రాయాలను నేరుగా తెలుసుకుని వారికి సంక్షేమ పథకాలు అందజేసే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ చేపట్టిన 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం మంగళవారం శంఖవరం మండలంలోని అన్నవరం గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ బొమ్మిడి సత్యనారాయణ ఆద్వర్యంలో ఇంటింటికి వెళ్ళి ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు.గ్రామంలోని ప్రతీ ఇంటిని సందర్శించి పేద, మద్యతరగతి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా నిరుపేద కుటుంబాల సంక్షేమానికి, బడుగు, బలహీన వర్గాల వారికి ప్రభుత్వం అందజేస్తున్న తోడ్పాటు, సూపర్-6 హామీల అమలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, యువతకు ఉపాధి అవకాశాలు, విద్యార్థులకు ప్రోత్సాహక పథకాలు, సామాజిక భద్రతా కార్యక్రమాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వివరిస్తూ ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. అలాగే అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం,నూతన పరిశ్రమల ఏర్పాటు, పెట్టుబడుల ఆకర్షణ, మౌలిక సదుపాయాల విస్తరణ వంటి రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కొందరు తమ సమస్యలు, స్థానిక అవసరాలు, తమకు చెయ్యాల్సిన అభివృద్ధి పనులను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. వీటిపై బొమ్మిడి సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, పేదల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలు తెలిపిన ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, మడ్డు వీరబాబు, సోము సురేష్, కె నేరుబాబు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలోనే ప్రతి ఇంటా సంక్షేమ కాంతులు: ఎమ్మెల్యే ఆనందరావు



అమలాపురం ఆగస్టు 4 అల్లవరం మండలం మొగళ్ళమూరు, గోడిలంక గ్రామాల్లో ఊపందుకున్న 'ఇంటింటి ప్రచారం' జన నీరాజనం మధ్య సాగిన అమలాపురం శాసనసభ్యుల ఆనందరావు పర్యటన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా సంక్షేమం, ప్రాంతీయ అభివృద్ధే ధ్యేయంగా పాలన సాగుతోందని అమలాపురం గౌరవ శాసనసభ్యులు శ్రీ అయితాబత్తుల ఆనందరావు స్పష్టం చేశారు. నియోజకవర్గవ్యాప్తంగా సాగుతున్న 'ఇంటింటి ప్రచారం' కార్యక్రమంలో భాగంగా మంగళవారం అల్లవరం మండలంలోని మొగళ్ళమూరు మరియు గోడిలంక గ్రామాల్లో ఎమ్మెల్యే ఆనందరావు విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే గారు ప్రతి ఇంటికీ వెళ్ళి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. గత రెండేళ్ళ కూటమి ప్రభుత్వ సుపరిపాలనలో లబ్ధిదారులకు సమకూరిన సంక్షేమ ప్రయోజనాలను, గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ ప్రజలతో నేరుగా ముఖాముఖి నిర్వహించారు. స్థానికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్న ఆయన, వాటిని ప్రాధాన్యతా క్రమంలో త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ ఆనందరావు మాట్లాడుతూ... లిగౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అనుభవజ్ఞానంతో కూడిన దూరదృష్టి, లిఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ ప్రజానిబద్ధత, మరియు విద్యా, సమాచార సాంకేతిక శాఖల మంత్రి శ్రీ నారా లోకేష్ కార్యాచరణ నైపుణ్యాల కలయికతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పథంలో సరికొత్త రికార్డులను సృష్టిస్తోందన్నారు. సంక్షేమ పథకాలు ఎలాంటి వ్యత్యాసాల్లేకుండా అర్హులందరికీ పారదర్శకంగా అందుతున్నాయని తెలిపారు.

## ఎముకలు,కీళ్ళ,సాధారణ వ్యాధులపై అవగాహన

జాతీయ ఎముకలు మరియు కీళ్ళ దినోత్సవం సందర్భంగా కమ్యూనిటీ పారా మెడిక్స్ - ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పిఎంపి అసోసియేషన్) రాజానగరం,రంగంపేట మండలాల ఆధ్వర్యంలో మంగళవారం మండల అధ్యక్షులు బుడ్డిగ అప్పారావు అధ్యక్షతన స్థానిక గ్రీన్ పార్క్ కన్వెన్షన్ లో వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో పాల్గొన్న రాజమండ్రి కి చెందిన శ్రీకర హాస్పిటల్ ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ రోహిత్ కుమార్,శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ కె అనుష్,జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ఎన్జే పృధ్వీకృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ రోహిత్ కుమార్ మాట్లాడుతూ ఎముకల, కీళ్ళ కు సంబంధించిన ఆర్థరైటిస్,ఆస్టియోపోరాసిస్,రుమటయిడ్ ఆర్థరైటిస్, గౌటీ ఆర్థరైటిస్ లను ఎలా గుర్తించాలో ఏవిధమైన ప్రాథమిక వైద్యం అందించాలో వివరించారు.రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జరీల గురించి, వెన్నుపాముకు కు సంబంధించిన రుగ్మతల గురించి తెలిపారు.డాక్టర్ కె అనుష్ మాట్లాడుతూ లాప్రోస్కోపిక్ సర్జరీల ఆవశ్యకతను వివరించారు. డాక్టర్ ఎన్జే పృధ్వీకృష్ణ మాట్లాడుతూ అధిక రక్తపోటు, మధుమేహం, సీజనల్ గా వచ్చే జ్వరాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర మీడియా కన్వీనర్ బళ్ళా శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పి దేవానందం, జిల్లా కోశాధికారి పి చిన్ని, మండల కార్యదర్శి కాపా సత్యనారాయణ, కోశాధికారి ఆరుగొల్లి నాగేశ్వరరావు,డి వీర్రాజు, డి గోపి,కె సత్తిబాబు, కాశీవిశ్వనాథ్, చంద్రశేఖర్, రమేష్,అమ్మేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్ల పాలనపై చంద్రబాబు లెక్కల పత్రం..

# అప్పులు, ఆదాయం, అభివృద్ధి




కూటమి ప్రభుత్వంలో ఎన్నికల హామీలు అన్నీ నెరవేర్చామని, కొన్ని విషయాల్లో చెప్పినవాటికంటే ఎక్కువగానే చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. మంగళవారం సచివాలయంలో ప్రత్యేకంగా నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం చేశారని, తాను బాధ్యతలు తీసుకున్న తర్వాత రాష్ట్రాన్ని గాడిలో పెట్టినట్లు వివరించారు. పేద, ధనికుల మధ్య ఆర్థిక అసమానతలు తగ్గించేలా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సాధికారతే ధ్యేయంగా వారికి అత్యుత్తమ విద్యను అందిస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగానే బడుగు, బలహీన వర్గాల పిల్లలను ఐఐటీ, నీట్, యూపీపీఎస్సీ వంటి దేశస్థాయి పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.ాశ్రీంశీ =ఝ఼స - విరాట్ కోహ్లీ అగ్రెషన్ వెనుక అసలు నిజం.. మహిళా సాధికారత, డ్వాక్రా నెట్‌వర్క్ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో భారీ ఎత్తున ఎస్ హెచ్ జీ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసినట్లు సీఎం తెలిపారు. 2026--27 నాటికి ఏకంగా 5 లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని, దీనికోసం రూ.2,246 కోట్ల మేర క్రెడిట్ సపోర్ట్ అందిస్తున్నట్లు వెల్లడించారు. బ్యాంకుల ద్వారా డ్వాక్రా మహిళలు రూ.43,219 కోట్ల భారీ రుణాలను పొందగలుగుతున్నారని, అలాగే డ్వాక్రా సంఘాల ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం ప్రత్యేకంగా 'స్వయం' బ్రాండ్‌ను ఏర్పాటు చేసినట్లు సీఎం తెలిపారు. ప్రజా-ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) ద్వారా రాష్ట్రంలో అద్భుతమైన అభివృద్ధి జరుగుతోందని, దీనివల్ల ప్రజలకు పెద్దఎత్తున మేలు జరుగుతోందని సీఎం స్పష్టం చేశారు. పీపీపీ విధానం ద్వారా సాధిస్తున్న పురోగతిని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. బంకీపూర్ లో బీజేపీ సెల్ఫ్ గోల్.. ఈ తప్పులతోనే ఓటమి! మూలధన వ్యయం పెంపు రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనకు మూలధన వ్యయం కింద అత్యధికంగా నిధులు కేటాయిస్తున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. 2019-24 మధ్య ఉన్న గత ప్రభుత్వంతో పోలిస్తే, ప్రస్తుతం ఒకటిన్నర రెట్లు ఎక్కువగా మూలధన వ్యయం కింద ఖర్చు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని విషవలయం నుంచి పూర్తిగా 'డెవలప్‌మెంట్ సైకిల్' వైపు తీసుకువెళ్తున్నామని, ఇందుకోసం పూర్తిగా ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ పాలసీలను అమలోకి తెచ్చినట్లు తెలిపారు. గత రెండేళ్ల కాలంలో వివిధ కీలక ప్రాజెక్టులుకు భారీగా నిధులు వెచ్చించినట్లు సీఎం వివరించారు. రాజధాని నిర్మాణం కోసం రూ. 10,000 కోట్లు, పోలవరం ప్రాజెక్టుకి రూ. 8,300 కోట్లు, పోర్టుల అభివృద్ధికి రూ. 5,437 కోట్లు, జల్ జీవన్ మిషన్ పనుల నిమిత్తం రూ. 1,142 కోట్లు, ఎయిర్‌పోర్టుల అభివృద్ధికి రూ. 2,302 కోట్లు వెచ్చించామని సీఎం వివరించారు.

ఇవి కాకుండా, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో జాతీయ రహదారుల కోసం ఇప్పటివరకు రూ. 38,800 కోట్లు, రైల్వేల అభివృద్ధి కోసం రూ. 64,417 కోట్లు ఖర్చు చేసిందని ఆయన వెల్లడించారు. తలసరి ఆదాయం - ఆర్థిక అంతరాలు ఆదాయం రావాలన్నా, అభివృద్ధి జరగాలన్నా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు రావాలని సీఎం అభిప్రాయపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో తలసరి ఆదాయం రూ.95,231గా ఉండేదని, రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,24,104కు చేరగా, ఏపీ మాత్రం రూ.93,903కు పడిపోయిందని తెలిపారు. దీనివల్ల రెండు రాష్ట్రాల మధ్య తలసరి ఆదాయంలో రూ.30,201 గ్యాప్ ఏర్పడిందన్నారు. రాజధానిని కోల్పోవడం, ఎక్కువ జనాభా ఉండటం, తక్కువ ఆదాయ వనరులతో రాష్ట్రం ఏర్పడటం వల్ల ప్రజల తలసరి ఆదాయం తగ్గిపోయిందని చెప్పారు. ఈ గడ్డు పరిస్థితి నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు తీవ్రంగా కష్టపడ్డామన్నారు. ప్రస్తుతం జీఎస్డీపీ 13.5 శాతంగా ఉండగా, అప్పుల జీఎస్డీపీ రేషియో 28.38 శాతంగా ఉందని తెలిపారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టడం ద్వారా ఏపీ, తెలంగాణల మధ్య ఉన్న రిసోర్స్ గ్యాప్‌ను 10 శాతం నుంచి 8 శాతానికి తగ్గించి, 2 శాతం మేర పూడ్చగలిగామని వివరించారు.ాశ్రీంశీ =ఝ఼స - మరో 15 ఏళ్లు అధికారంలో ఉండాలి: చంద్రబాబు హామీల అమలు - బ్రాండ్ ఏపీ పునరుద్ధరణ 2024 ఎన్నికల్లో రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని, 'బ్రాండ్ ఏపీ'ని తిరిగి తీసుకొస్తామని ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇచ్చిన ప్రతి మాటనూ, ఎవ్వరూ ఊహించని విధంగా, చెప్పిన తేదీల్లోనే సంక్షేమ ఫలాలను అందిస్తున్నామన్నారు. ఆదాయం పెరగాలంటే అభివృద్ధి జరగాలనే మూల సూత్రాన్ని నమ్ముతూ ముందుకు వెళ్తున్నామని, రాష్ట్ర ఆర్థిక సుస్థిరత కోసం అన్ని రకాల చర్యలు తీసుకుంటూ కొత్త పాలసీలను ప్రవేశపెట్టినట్లు చెప్పారు. 2019--24 మధ్య కాలంలో రాష్ట్ర ఆర్థిక వృద్ధి తీవ్రంగా మందగించిందని, ఒకవేళ 2014--19 నాటి వృద్ధి రేటు కొనసాగి ఉంటే ఏపీకి అదనంగా రూ.6.94 లక్షల కోట్ల జీఎస్డీపీ వచ్చేదని సీఎం తెలిపారు. 13.5 శాతం వృద్ధి రేటు నిలకడగా ఉంటే అదనంగా రూ.76,195 కోట్ల ఆదాయం సమకూరేదని, రెవెన్యూ పెరిగి అప్పులు చేయాల్సిన పరిస్థితి తప్పేదన్నారు. 2019-24 మధ్య విధ్వంసకర పాలన 2019--24 మధ్య కాలంలో రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని చంద్రబాబు విమర్శించారు. అమరావతి పనులు ఆగిపోయాయని, పోలవరం డయాఫ్రం వాల్ దెబ్బతిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ రంగంలో పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ల (పీపీఏ) రద్దుతో వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారని, దీనివల్ల రూ.32 వేల కోట్ల భారం పడిందని, రాష్ట్ర అప్పులు ఏకంగా రూ.1.30 లక్షల కోట్లకు పెరిగిపోయాయని మండిపడ్డారు. విద్యుత్‌ను వినియోగించుకోకుండానే కేవలం చెల్లింపుల రూపంలో రూ.9 వేల కోట్లు వృథా చేశారని సీఎం దుయ్యబట్టారు.

## విద్యార్థులకు తల్లికి వందనం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది

### "రెండేళ్ల నమ్మకం అభివృద్ధి-సంక్షేమం" డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గోరంట్ల...



**రాజమహేంద్రవరం, ఆగస్టు 04** : రాష్ట్రవ్యాప్తంగా 67 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదని రూరల్ శాసనసభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. ఈరోజు రూరల్ మండలం సాటిలైట్ సిటీ గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ జూనియర్ కాలేజీ నందు 46.20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన కెమిస్ట్రీ ల్యాబ్ మరియు బయాలజీ ల్యాబ్ లను ఎమ్మెల్యే గోరంట్ల ప్రారంభించారు. అలాగే "రెండేళ్ల నమ్మకం అభివృద్ధి-సంక్షేమం" డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ సంక్షేమ విజయాలు కరపత్రాలను పంపిణీ చేస్తూ, ప్రజల నుండి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో విద్యారంగంలో సమూల మార్పులు చోటు చేసుకుంటున్నాయని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పిస్తున్నామని, పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం కూడా బాగుందని అన్నారు. జూనియర్ కాలేజీ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించేందుకు అంచనాలు సిద్ధం చేశామని త్వరలోనే పనులు మొదలు పెడతామని హామీ ఇచ్చారు. నూతనంగా నిర్మించిన ల్యాబ్స్ నందు పరికరాలు ఏర్పాటు చేసుకునేందుకు సొంత నిధులు లక్ష రూపాయలు అందిస్తానని తెలిపారు. అలాగే స్కూల్ నందు టాయిలెట్లు నిర్మించేందుకు వాష్ ఇనిస్ట్యూట్ సంస్థ ముందుకు వచ్చిందని, నిర్మాణానికి ఏడు లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని 90% ఆ సంస్థ వారు నిధులు కేటాయిస్తారని, మిగిలిన 10 శాతం 70 వేల రూపాయలను కూడా ఎమ్మెల్యే గోరంట్ల తన సొంత నిధులు అందిస్తానని తెలిపారు. అనంతరం జూనియర్ కాలేజీ నందు ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ప్రేమలత విద్యార్థిని మొదటి సంవత్సరంలో 470 మార్కులకు గాను 466 సాధించిన సందర్భంగా 5000 రూపాయలు నగదు ప్రోత్సాహాన్ని ఎమ్మెల్యే అందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెల్త్ వింగ్ ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవి రామ్ కిరణ్, రూరల్ మండలం తెదేపా అధ్యక్షులు మత్సేటి ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి మజ్జి పద్మావతి, ఎంపీడీవో సునీల్ ఆర్మ్ స్ట్రాంగ్, ఎంఈఓ తులసీదాస్, స్కూల్ హెచ్.ఎం నున్న ప్రశాంతి, వాసిరెడ్డి బాబీ, గ్రామ కమిటీ అధ్యక్షులు నిచ్చినకోళ్ల సత్తిబాబు, ఎమ్మెస్సార్ శ్రీను, చోడడా లాజర్, బైరుత్తి సరోజినీ దేవి, పెంకె కోటేశ్వరరావు, గెద్దాడ వెంకటకృష్ణ, దార అన్నవరం, తనుబుద్ధి సుబ్బయ్య, షేక్ బాషా, బుడంపర్తి రామకృష్ణ, ర్యాలి సత్తిరాజు, అలంకార్ శ్రీను, పాలపర్తి రత్నం, కొమ్మోజు పెద్దిరాజు, మజ్జి కనకారావు, టేకి ఉమా మహేష్, వేగి కిషోర్, చోడడా సునీల్, గుడిపూడి నాగేంద్ర, మన్యం శ్రీను, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.